

16వ పేజీలో...

## సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 31, మే 2026 | 16 పేజీలు








# జిల్లా కలెక్టర్‌కి లోకాయుక్త.. అక్షింతలు

## 1/70 నిబంధనల ఉల్లంఘనపై ఆగ్రహం

- ఎటిఆర్ సమర్పించాలని నోటీస్ జారీ
- దమ్మపేట రెవెన్యూలో భూప్రకంపనలు
- రూ.7 కోట్ల విలువైన భూములను కాజేసిన "మహంకాళి"
- పరుగులు పెడుతున్న యంత్రాంగం
- భూభారతిలో "పార్టేషన్" లేకున్నా బరితెగింపు
- ఆ ఆరెకరాల అక్రమ మ్యుటేషన్ చేసిన దొంగలెవరు
- సమాచారం ఇచ్చేందుకు జంకుతున్న కార్యాలయం

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

దమ్మపేట రెవెన్యూలో ఎనిమిదేళ్ళ క్రితం ఓ తహశీల్దార్ బరితెగించి సాగించిన అక్రమాలూ.. అరాచకాలూ.. నిలువు దోపిడీ.., నేపథ్యం ఇన్నేళ్ళ తర్వాత ఇప్పుడున్న అధికారుల మెడలో తాచుపామై చుట్టుక్కూర్చుంది. ఈ దుర్మార్గంపై బాధిత రైతు గోన జగన్నాధరావు కంప్లయింట్ నెంబర్: 534/2024/బి1 పై లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన న్యాయస్థానం 28.04.2026 తేదీన ఇచ్చిన ఒక ఆర్డర్ నేరుగా జిల్లా కలెక్టర్ నే నిలదీయడం విశేషం. దమ్మపేట మండలం ఆకినేపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో 1/70 అమలవుతుండగా., బాధితుడిచ్చిన ఫిర్యాదుపై చర్యలు తీసుకోకపోవడం చట్ట ఉల్లంఘన అంటూ న్యాయస్థానం తన ఆర్డర్లో వ్యాఖ్యానించింది. పైన ప్రస్తావించిన బాధిత రైతు జగన్నాధరావుకు ఆ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 671, 629 ల్లో 32 ఎకరాల పట్టా భూమి ఉంది. ఇది వారి పూర్వీకులనుంచి సంక్రమించినది. కాగా 2018 సంవత్సరంలో అప్పటి దమ్మపేట తహశీల్దార్., కనీసం ఒంటిమీద స్పృహైనా లేకుండా ఈ భూమిని తన రికార్డుల్లో నమోదయి ఉన్న పట్టాదారుకు కనీస సమాచారం లేకుండానే.., అనర్హులకు హక్కులు మార్చిపారేసి పాస్‌పుస్తకాలు ఇచ్చేశారు. 1/70 సవరణలు అమలులో ఉన్నప్పుడు ఇలా చేయ కూడదు. ఇది పెద్ద నేరం. ఒరిజినల్ పట్టాదారు ఆమోదం ఉన్నాకూడా గిరిజనేతరుల మధ్యన భూలావాదేవీలు నిషిద్ధం. ఇంత పగడ్బందీ చట్టాలు పెట్టుకుని ఆ తహశీల్దార్ పేట్రేగిపోయారు. దీంతో బాధిత రైతు చాలా రోజులుగా 2వ పేజీలో...




2వ పేజీలో...

## శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీస్ ముందంజ

మాదక ద్రవ్యాల వినియోగం రవాణాపై ఉక్కు పాదం మోపండి

తెలంగాణ రాష్ట్ర డిజిపి సీవీ ఆనంద్

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త**

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నాయని రాష్ట్ర డీజీపీ సివి ఆనంద్ అన్నారు. పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్‌లో డీజీపీ మాట్లాడుతూ... మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణను ఛాలెంజ్ తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితులలో మాదకద్రవ్యాలను వినియోగం కట్టడి చేయకుంటే యువత భవిష్యత్తు దెబ్బతింటుందన్నారు. జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ హాస్టళ్లలో విద్యార్థుల అలవాట్లను పర్యవేక్షించాలని, విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల సరఫరా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, వాటి నియంత్రణకు సమన్వయంతో

## బాలికల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి



కలెక్టరేట్ లో మాక్ పార్లమెంట్ నిర్వహణ

పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, మే 30 ప్రభాతవార్త**

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా వారోత్సవాల సందర్భంగా శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కౌమారదశ బాలికలతో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. 16 లో..

## రూ.24 కోట్లతో .. నాలుగు చెక్ డ్యామ్‌ల నిర్మాణం



2వ పేజీలో...

- సాగు లోకి రానున్న 1200 ఎకరాల విస్తీరణం
- చెరువులో అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే చర్యలు
- ఇరిగేషన్ ఈఈ రమేష్ రెడ్డి వెల్లడి
- కట్టుకాచారం చెక్ డ్యామ్ పనులను పరిశీలించిన ఇరిగేషన్ ఈఈ రమేష్‌రెడ్డి

**నేలకొండపల్లి, మే 30 ప్రభాతవార్త**

నూతనంగా రూ.24 కోట్లతో చెక్ డ్యామ్‌లు నిర్మిస్తున్నట్లు ఇరిగేషన్ ఈఈ రమేష్ రెడ్డి వెల్లడించారు. కట్టుకాచారం గ్రామం వద్ద నూతనంగా నిర్మిస్తున్న చెక్ డ్యామ్ నిర్మాణ

## జిల్లాకలెక్టర్‌కి లోకాయుక్త అక్షింతలు

### మొదటి పేజీ తరువాయి..

ఈ దారుణం మీద ఫిర్యాదులతో అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో కేసు లోకాయుక్తకు చేరగా..,జిల్లా కలెక్టర్ 20.11.2024 తేదీతో లోకాయుక్తకు ఒక నివేదిక సమర్పించారు. కుటుంబ వివాదాల వల్ల ఈ సమస్య తలెత్తిందని..,కాగా వాళ్ళూ వాళ్ళూ రాజీపడ్డారంటూ ఈ నివేదికలో పేర్కొనగా..,దీన్ని న్యాయస్థానం తప్పుపట్టింది. 1/70 అమల్లో ఉన్న ఆకినేపల్లి రెవెన్యూలో గిరిజనేతరుల మధ్యన 2018 సంవత్సరంలో ఏవిధంగా భూయాజమాన్య హక్కుల మార్పిడి జరుగుతుందని., రాజీలు పడటమేమిటని ప్రశ్నిస్తూ., తక్షణం చర్యలు ఎందుకు తీసుకోలేదని (వయలేషన్ ఆఫ్ ది 1/70 ఏక్ట్ అండ్ ఇఫడట్ ఈజ్‌సో వై ది అథారిటీస్ ఆర్ నాట్ టేకెన్ ఏక్షన్) అంటూ అక్షింతలు వేసింది. అంతే కాదు ఈ 20.11.2024 తేదీ నివేదికపై ఏవిధమైన చర్యలు తీసుకుంటున్నారో తదుపరి వాయిదాకి చెప్పాలని కూడా భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్‌కి న్యాయస్థానం నోటీస్ ఇవ్వడం గమనార్హం. వాయిదా 22.12.2026 న పడింది. ఆరోజు కలెక్టర్ స్పందించాల్సి ఉందన్నమాట. ఈ పర్యవసానంతో దమ్మపేట ఏజన్సీ ఉలిక్కిపడింది.

**రూ.7 కోట్ల విలువైన ఆస్తి అన్యాక్రాంతం**

అవినీతి తహశీల్దార్ చర్యతో ఏకంగా రూ.7కోట్ల విలువైన భూమి అన్యాక్రాంతమైంది. 1/70 నవరణకు విరుద్ధంగా అక్రమంగా రెవెన్యూలో భూయాజమాన్య హక్కులు మారిపోయాయి. ఎకరాకు కేవలం రూ.20లక్షలు వేసుకుంటే మాత్రమే రూ.7కోట్లు. కానీ ఈరోజున దీని విలువ ఇంకా అధికంగానే ఉంటుంది. కొందరు రైతులు చెబుతున్న దాని ప్రకారం రూ.10కోట్లు దాటినా ఆశ్చర్యం లేదంటున్నారు. ఈ దొంగ తనానికి పాల్పడిన తహశీల్దార్ కూడా లక్షలు లంచాలుగా పుచ్చుకుని ఇంత దాష్టీకానికి పాల్పడినట్లు తీవ్రస్థాయిలో ఆరోపణలున్నాయి.

**పార్టేషన్ ఎలా చేశారు**

ఇదే దమ్మపేట రెవెన్యూ కార్యాలయ పరిధిలో రూ.కోట్లు విలువ చేసే భూములను దొంగతనంగా "పార్టేషన్" మాద్యుల్లో అక్రమ భూయాజమాన్య హక్కులు చేసి పారేసినట్లు తీవ్ర స్థాయిలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటిదాకా ఇది అనుమానం మాత్రమే. బాధిత రైతు ఒకరు నేరుగా ప్రభాతవార్తకు ఈ విషయాన్ని లిఖితపూర్వకంగా అందించారు. తన పేరిట ఉన్న రికార్డుని "పార్టేషన్" మార్గంద్వారా హక్కులు మార్చినట్లు తెలుస్తున్నదని.,తాను దీనిపై దమ్మపేట కార్యాలయంలో పూర్తిగా రికార్డు తనిఖీ చేసుకున్నాక, అది నిజమైతే అసలు ఇంత దారుణానికి ఒడిగట్టిందెవరో తేల్చుకుంటానని.,ఎవరినీ వదిలిపెట్టేది లేదని అన్నారాయన. నిజానికి భూభారతి లో ఎజన్సీలో పార్టేషన్ అనేది లేనేలేదు. పైగా ఒరిజినల్ వారసులమధ్యనే ఈ వెసులుబాటు లేదు. కుటుంబానికి చెందిన ఇతరుల మధ్యన నిజంగా ఆ పార్టేషనే జరిగి ఉంటే దమ్మపేట రెవెన్యూ అల్లకల్లోలం కాక తప్పదు.

## రూ.24 కోట్లతో నాలుగు చెక్ డ్యామ్‌ల నిర్మాణం

### మొదటి పేజీ తరువాయి..

పనులను శనివారం ఆయన పరిశీలించారు. సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఈఈ రమేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తో నాలుగు చెక్ డ్యామ్ లను మంజూరు చేసినట్లు తెలిపారు. నూతనంగా పైనంపల్లి, కట్టుకాచారాం, శంకరగిరితండా, ఊటవాగు తండాలలో రూ.24



కోట్లతో చెక్ డ్యామ్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ చెక్ డ్యామ్ నిర్మాణాల వలన దాదాపు 1200 ఎకరాలు సాగులోకి రానున్నట్లు తెలిపారు. ఈ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి మూడు నెలలలో వినియోగం లోకి తీసుకువచ్చేందుకు కార్యాచరణను రూపొందించినట్లు ఆయన తెలిపారు. చెక్ డ్యామ్ వలన భూగర్భజలాలు పెరుగుతాయని ఆయన చెప్పారు. చెక్ డ్యామ్ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆయన ఆదేశించారు. చెరువులలో అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. అదే విధంగా చెరువులో అక్రమంగా నీటిని తొలగించి చేపల వేట సాగిస్తే చర్యలు చేపడతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు, జేఈ లు టి.నరేష్, రుత్విన్ రెడ్డి, క్వాలిటీ కంట్రోల్ అధికారి రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల్లో అగ్నిప్రమాదాలను నివారించాలి

**-జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ శాఖ అధికారి మరియన్న**

**మహబూబాబాద్ రూరల్,మే30,ప్రభాతవార్త:**



ప్రతి సంవత్సరం ఉద్యాన పంటల్లో అగ్నిప్రమాదాలు జరిగిన నష్టం జరుగుతున్న నేపథ్యంలో రైతులు అగ్నిప్రమాదాల నివారణ చర్యలను పాటించాలని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో 59,504ఎకరాల్లో ఉద్యాన, పట్టుపరిశ్రమ పంటలు సాగులో ఉన్నాయని వీటిలో ప్రధానంగా ఆయిల్‌పామ్, మామిడి, మిర్చి, కూరగాయలు, అరటి, జామ, బొప్పాయి, నిమ్మ, పూలు, మల్బారి సాగులో ఉన్నాయన్నారు. ప్రతి సంవత్సరం ఉద్యానపంటల్లో అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని తద్వారా బిందు సేద్య పరికరాలు కూడా అగ్నికి ఆహుతిఅవుతున్నాయన్నారు. రైతులు తప్పనిసరిగా నివారణ చర్యలు పాటిస్తే నష్టాల భారి నుండి తప్పించుకోవచ్చున్నారు. పంట వ్యర్థాలను తగులబెట్టకుండా ఉండాలన్నారు. తోట చుట్టూ ఫైర్‌లైన్ ఏర్పాటు చేయడంతో పాటు ఆరు అడుగుల దూరంతో చుట్టూ ఎలాంటి ఎండిన ఆకులు, ఇతర వాటిని తీసేయాలన్నారు. కప్పటికప్పుడు కలుపును నివారించాలన్నారు. ప్రూనింగ్, కొమ్మ కత్తిరింపులు చేస్తూ కాయకోతను సులువుగా చేసుకోవాలన్నారు. తోటలలో అంతర పంటలు సాగుచేసుకోవాలని, పశుగ్రాసం పెంచాలన్నారు. శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించి రైతులు నష్టాల పూర్తిగా తగ్గించుకునే ప్రయత్నం చేయాలన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి




**గార్ల,మే30,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని తక్షణమే నెరవేలని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా ఉద్యమకారులను గుర్తించకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా జూన్ 2న జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల లోపు ఉద్యమకారులను గుర్తించి వారికి అన్ని విధాల సహకరించాలన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మిలిటెంట్ పోరాటాల ద్వారా తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన పార్టీ సిపిఐ అన్నారు. ఈ సమావేశంలో కట్టెబోయిన శ్రీనివాస్, వెంకన్న, శ్రీనివాస్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వృద్ధురాలు మృతి...!

**బయ్యారం,ప్రభాతవార్త,మే 30:**



బయ్యారం మండలంలోని జంగ్లతండా పంచాయతీ పరిధిలో చెవ్వ వీరమ్మ (70) వడదెబ్బతో శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గత మూడు రోజులుగా తీవ్ర ఎండ వేడి ఉక్కపోత తాళలేక వాంతులు, విరోచనాలతో ఇబ్బంది పడుతున్న వీరమ్మను శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులు అత్యవసర చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యలోనే మృత్యువాత పడినట్లు మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీస్ ముందంజ

### మొదటి పేజీ తరువాయి..

పనిచేయాలని తెలిపారు. సాధారణ దొంగతనం కేసుల కంటే సైబర్ నేరాలు చాలా వేగంగా పెరుగుతున్నాయని,. సమాజంలో మారుతున్న సాంకేతికతను వాడుకుంటూ సైబర్ నేరగాళ్ళు వేల కోట్లు దోచుకుంటున్న నేపథ్యంలో పోలీస్ అధికారులు సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్ని ప్రజలను చైతన్యం పరచాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, ప్రాణ నష్టాన్ని తగ్గించడానికి రహదారి భద్రతను మెరుగుపరచడానికి, వాహనాల రాకపోకలను సులభతరం చేయడానికి ట్రాఫిక్ మేనేజ్ మెంట్ ఖచ్చితమైన అమలు చేయాలన్నారు.మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ లైంగిక వేధింపులు, గృహహింస, సైబర్ నేరాలు వంటి సమస్యలను అరికట్టడానికి షీ టీమ్స్ భరోసా కేంద్రాలు వంటి ప్రత్యేక విభాగాలు నిరంతరం పనిచేయాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్ ద్వారా రాత్రి వేళల్లో గస్తీ, కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, విస్తృత వాహన తనిఖీలు చేపట్టాలన్నారు.సమాజంలో శాంతిభద్రతలను కాపాడే పోలీసు వ్యవస్థకు పారదర్శకత అనేది అత్యంత ప్రాముఖ్యమైనదని, ఇది వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పెంపొందిస్తుందన్నారు.నేర రహిత సమాజం, కఠినమైన చట్టాల అమలు కోసం పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండటం అవసరమని అన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ పలు అంశాలపై వివరించారు.

## కన్న కలలను సార్థకం చేసుకోవాలి

**గార్ల,మే30,ప్రభాతవార్త:**



భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కన్న కలలను ఎంచుకున్న లక్ష్యాలను సార్థకం చేసుకోవాలని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతి హతిరాంనాయక్ అన్నారు. మండలకేంద్రానికి చెందిన కోట శ్రీనివాస్ దంపతుల కుమారుడు వరుణ్ సందేశ్ ఈ సెట్ రాష్ట్రస్థాయి 80వ ర్యాంకు సాదించిన సందర్భంగా శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అతన్ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఆర్ఎంపిగా వైద్యవృత్తిలో సేవలందిస్తూ పేదరికంతో ఉన్నత చదువులకు ప్రోత్సహిస్తున్న బాబు తండ్రి శ్రీనివాస్‌ను అభినందించారు. పేద కుటుంబం కావడంతో బాల్యం నుండి ప్రభుత్వ మోడల్ స్కూళ్లలో చదువుతూ పదవ తరగతిలో 9.8జీపిఏ సాదించి పాలిటెక్నిక్ డిప్లమా ఈసీఈలో మంచి మార్కులతో పూర్తి చేసిన వరుణ్ సందేశ్ ఇంజనీరింగ్ పూర్తి చేసి సివిల్స్ సాదించి సమాజానికి సేవలదించడం లక్ష్యమన్నారు. ఈసెట్ రాష్ట్రస్థాయి ర్యాంకు సాదించడం పట్ల సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, వెంకటరెడ్డి, రూప్సీ లక్ష్మి, బట్టు నాగరాజు, వెంకట్‌లాల్, శీలంశెట్టి రమేష్, గంగావత్ రాంసింగ్‌నాయక్, భూక్య రాంసింగ్‌నాయక్‌లు హర్షం వ్యకతం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, వార్డు సభ్యుడు శ్రీనివాస్, హతిరాంనాయక్, చిన్ని, ఉపేందర్ రెడ్డి, సుధాకర్, చారి, శ్రీధర్, కృష్ణ, రమేష్, కోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

**-పద్మశాలి సంఘం హర్షం:**

కోట వరుణ్ సందేశ్ ఈసెట్ రాష్ట్రస్థాయి 80వ ర్యాంకు సాదించడం పట్ల పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షుడు అలువాల రామకృష్ణ, సత్యవతి దంపతులు, కోట ఉత్తరయ్య, నర్సయ్య, శ్రీనివాస్, శ్రీను తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## అక్రమ సారాయిపై పోలీసుల ఉక్కుపాదం

**మరిపెడ,మే30,ప్రభాతవార్త:**

మండలంలోని కోటియాతండా గ్రామపంచాయతీ పరిధిలోని చౌలతండా, జాల్‌తండా, అర్లగడ్డతండాల్లో మరిపెడ పోలీసులు సీఐ ఎల్.పవన్ కుమార్ ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో 50లీటర్ల అక్రమ సారాయి, 4క్వింటాళ్ల బెల్లం, 50కిలోల పటికను స్వాధీనం చేసుకున్నారు. అలాగే సారాయి తయారీకి సిద్ధంగా ఉంచిన వెయ్యి లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. అదేవిధంగా సరైన పత్రాలు లేని పది ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలో మరిపెడ ఎస్సై గండ్రాతి సతీష్, చిన్నగూడూరు ఎస్సై కుశకుమార్‌తో, పాటు 25మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అక్రమ సారాయి తయారీ, విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## వైరా మున్సిపాలిటీ కమీషనర్‌గా ఎం.రామచంద్రరావు నియమితులయ్యారు

వైరా టౌన్ మే 30 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ కమీషనర్‌గా ఎం.రామచంద్రరావు నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం సీడీఎంఏ టీకే శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు. వైరా మున్సిపాలిటీ కమీషనర్‌గా పనిచేసిన యు.గురులింగం గత ఏప్రిల్ 30వ తేదీన నల్గొండ జిల్లా చిట్యాలకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఎఫ్ఎసి కమిషనర్‌గా మధిర కమిషనర్ సంపత్ కుమార్‌ను నియమించారు. అయితే శనివారం వైరా మున్సిపాలిటీ రెగ్యులర్ కమిషనర్‌గా రామచంద్రరావు నియమితులయ్యారు. కుసుమంచి మండ లంలో ఎంపీడీవోగా పనిచేసిన ఆయన కల్లూరు మున్సిపాలిటీ కమిషనర్‌గా గతంలో బాధ్యతలు నిర్వహించారు. మున్సిపాలిటీ ఎన్నికల వేళ సొంత జిల్లా నుంచి తిరుమలగిరి మున్సిపాలిటీకు ఆయన బదిలీ అయ్యారు. అయితే ప్రస్తుతం ఆయన అక్కడ నుంచి వైరాకు బదిలీపై వచ్చారు.



## విద్యుత్ అధికారుల నిరక్ష్యం..

### విద్యుత్ ఘాతానికి గో మాతలు బలి...

### వరుస ఘటనలు జరుగుతున్నా చెర్యలకు నో..

కొణిజర్ల మే 30 ప్రభాత వార్త :

విద్యుత్ శాఖ అధికారుల నిరక్ష ్యవైఖరితో.. విద్యుత్ ఘాతానికి గురై గోమాతలు బలవుతున్న దుస్థితి కొనిజర్ల మండలంలో దాపరిచింది.. మండల పరిధిలో గత సోమవారం సాయంత్రం భారీ ఈదురుగాలి వీచడంతో గుబ్బగుర్తి,మేకాలకుంట, ఎల్లన నగర్, ఉప్పల్ చెలక తదితర గ్రామాల్లో చెట్లు, పలువురి ఇంటిపై కప్పులుతో పాటు విద్యుత్ నేలకూలడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. కాగా ఇట్టి విద్యుత్



సమస్యను ఆ శాఖ అధికారులు కొంతమేరకు పరిష్కరించినా.. ఉప్పల చెలక తదితరు గ్రామాల్లో పూర్తిస్థాయిలో మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో.. క్రింద పడ్డ విద్యుత్ స్తంభాల వైర్లకు విద్యుత్ సరఫరా కావడంతో శనివారం నాడు గ్రామానికి చెందిన గూగుల్ రాజా, గూగులోత్ వెంకన్న, భూక్య కుమార్ కు చెందిన మూడు ఆవులు మేతకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాయి.. ఇట్టి ఘటనకు ప్రధాన కారణం విద్యుత్ శాఖ అధికారులు నిరక్ష ్య ధోరణి వల్లే పడిపోయిన స్తంభాలకు కరెంటు సరఫరా కావడం ద్వారా మా గో మాతలు మృతి చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా , అదే గ్రామంలో ఈనెల 21వ తారీఖున విద్యుత్ నియంత్రిక తెగిపడి గూగుల్ చందు, ధారావత్ రామకోటి కి చెందిన ఆవు ఒక గేదె మృతి చెందిన సంగతి విధితమే. ఇలా ఒకే గ్రామంలో వరుస విద్యుత్ షాక్ ఘటనలు చోటుచేసుకుంటున్నా సంబంధిత అధికారులు నో.. అంటూ పెడచెవిన పెడుతూ,పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయటం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. కాగా ఇట్టి విద్యుత్ స్తంభాలను సదరు కాంట్రాక్టర్ నాసిరకం స్తంబాలు వేయడం ద్వారానే తద్వారా ఏ పాటి గాలివాన వచ్చినా, స్తంబాలు విరిగి పడుతున్నాయని,ఇట్టి విషయాన్ని అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని రైతులు తమ ఆవేదన వెలిబుచ్చి,ఇట్టి విషయమై విద్యుత్ ఘాతం వల్ల చనిపోయిన ఆవులకు తక్షణమే నష్టపరిహారం అందించి, నేలకూలిన విద్యుత్ స్తంభాలకు మరమ్మత్తులు చేపట్టాలని రైతుల కోరుతున్నారు.

## మోసలకు పాల్పడుతున్న నిందుతుడు అరెస్ట్...

### రిమాండ్ తరలిపింపు

### టౌన్ ఏసీపీ రమణమూర్తి

ఖమ్మం అర్బన్,మే30(ప్రభాత వార్త )

మోసలకు పాల్పడుతున్న నిందుతుడు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించామని టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు.శనివారం రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం లో వివరాలు వెల్లడిస్తూ.. కాకినాడ జిల్లా కిర్లంపూడి గ్రామానికి చెందిన ఎన్టిపిసి రామగుండం మాజీ ఉద్యోగి తోట బాలాజీ నాయుడు అనే వ్యక్తి పరిచయమై తనకు చాలామంది పరిచయస్తులు ఉన్నారని వారి ద్వారా లోన్లు ఇప్పిస్తాను అని చెప్పగాపువ్వాడ ఉదయ నగర్ గ్రామం రఘునాథపాలెం మండలం కు చెందిన వడ్లకుంట శివ అనే వ్యక్తి కుటుంబ అవసరాల నిమిత్తం 10 లక్షల



రూపాయలు అవసరం ఉన్నదని, ఇప్పించమని తోట బాలాజీ నాయుడు ని అడుగగా అతను అట్టిలోను ఇప్పించుట గురించి మూడు లక్షల రూపాయలు ఖర్చు అవుతాయని చెప్పగా వడ్లకుంట శివ ఖమ్మానికి చెందిన తన స్నేహితుల ద్వారా రెండు లక్షల 50 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా తోట బాలాజీ నాయుడు కి పంపినాడు.సదరు తోట బాలాజీ నాయుడు గతంలో ఎన్టిపిసి రామగుండం నందు ఏఈ గా పనిచేస్తూ.. ఏసీబీ సిబిఐ వారికి లంచం తీసుకుంటూ దొరికి ఉద్యోగం నుండి తీసివేయబడినాడు. అప్పటి నుండి రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న నాయకులు లకు ఫోన్ చేసి నేను అడిషనల్ సెక్రెటరీ, ఫైనాన్స్ డిపార్ట్మెంట్, అని ఫోన్ చేసి చెప్పి ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన మరియు చీఫ్ మినిస్టర్ అన్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ కు సంబంధించి మీ నియోజకవర్గానికి ఫండ్స్ వచ్చినవి అని మీ నియోజకవర్గ నుండి అప్లికేషన్లు పంపండి మనిషికి 2500/ రూపాయలు చలానాగా కట్టాలి నేను స్కానర్ పెడతాను పదిమందికి 25 వేల రూపాయలు చొప్పున మీరు ఎంతమందికి కావాలో అన్ని డబ్బులు నేను పెట్టిన స్కానర్ కు కొట్టమని డబ్బులు కొట్టించుకునే వాడు. సదరు తోట బాలాజీ నాయుడు గతంలో 2016 వ సంవత్సరంలో బంజారాహిల్స్ పోలీసు వారు పీడీ యాక్ట్ పెట్టి చంచల్ గూడ జైలుకి పంపినారు. అదేవిధంగా 2025 సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఫోన్ చేసి డబ్బులు తీసుకుని అట్టి కేసులో కూడా జైలుకు పోయి వచ్చినాడు. సదరు బాలాజీ నాయుడు రెండు రాష్ట్రాల్లో ఉన్న నాయకులని లక్ష ్యంగా చేసుకొని వారి వద్ద నుండి మోసపూరితంగా డబ్బులు తీసుకుంటూ అదే విధంగా రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని పువ్వాడ ఉదయ నగర్ కు చెందిన వడ్లకుంట శివ అనే వ్యక్తిని కూడా మోసం చేసి రెండు లక్షల 50 వేల రూపాయలు నగదును క్యూ ఆర్ కోడ్ స్కానర్లు పెట్టి మోసపూరితంగా డబ్బులు తీసుకున్నాడు. ఇట్టి కేసుని రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎండి ఉస్మాన్ షరీఫ్ కేసు నమోదు చేయడం జరిగింది.ప్రస్తుతం చించు పేట, జండా చెట్టు బజార్, తెనాలి తాలూకా, గుంటూరు జిల్లాలో నివాసం ఉంటునట్లు విచారణ నిందుతుడు తెలిపారు. నిందుతుడిని శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు.




## వడదెబ్బకు గురై వ్యక్తి మృతి.....

పెనుబల్లి,మే 30, ప్రభాతవార్త

వడదెబ్బకు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన పెనుబల్లి మండలం ఉప్పలచిలక గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కొత్త కారాయిగూడెం గ్రామనికి చెందిన జోనేబోయిన ముత్తయ్య (50) కూలీ పనులకు వెళ్తుంటాడు. భార్య పుట్టింటికి వెళ్లడంతో రెండు రోజులుగా వడ దెబ్బతో వాంతులు అవుతుండగా ఇంట్లో ఒక్కడే ఉండలేక ఉప్పలచిలక గ్రామంలో బంధువులు వద్దకు వెళ్ళాడు. అక్కడ పరిస్థితి విషమించడంతో పెనుబల్లి ఏరియా హాస్పిటల్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ముత్తయ్య మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## వడదెబ్బకు మహిళ మృతి?

పినపాక,ప్రభాత వార్త,మే 30.

మండల పరిధిలోని చింతల బయ్యారం గ్రామంలో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం పొనగంటి భద్రమ్మ (53) తమ ఇంటి వద్దనే వడదెబ్బకు గురై మృతి చెందినట్లు తెలిపారు.ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అధికారిక నిర్ధారణ వివరాలు తెలియాల్సి ఉంది.

## కేబుల్ ను దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తులు.

### ఆర్థికంగా నష్టపోయిన రైతన్నలు.

పినపాక ప్రభాతవార్త,మే 30.

మండల పరిధిలోని మల్లారం పంచాయతీ గొట్టెల్ల గ్రామ సమీపంలో లో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు 12 మంది రైతులకు



సంబంధించిన మోటర్ కేబుల్ వైర్లను దొంగలించారు.ఇటీవల గ్రామ సర్పంచ్ ఇర్పా సాంబశివరావు మంచినీటి సమస్యను పరిష్కరించే నేపథ్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్ కు సంబంధించిన వైర్ ను సైతం దొంగలు దొంగిలించడం జరిగింది.శనివారం ఉదయం పొలాల్లోకి వెళ్లిన రైతులు తమ విద్యుత్ మోటార్ల వద్ద ఏర్పాటు చేసిన మోటార్ కేబుల్ వైరు దొంగిలించిన విషయం తెలుసుకొని స్థానిక ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మొత్తం 12 మంది రైతుల మోటార్లకు సంబంధించి సుమారు రెండు లక్షల యాభై వేల రూపాయల విలువ గల కేబుల్ వైర్లను దొంగలించారు. అప్పు చేసి వ్యవసాయం మొదలుపెట్టే సమయంలో రైతులకు ఆర్థికంగా నష్టం చేకూర్చినట్లయ్యింది. రైతుల పొలాల్లో విద్యుత్ మోటర్లు వైర్లు భవిష్యత్తు లో దొంగతనాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకొని రైతులకు అండగా నిలవాలని రైతన్నలు కోరుతున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని దూషించిన వ్యక్తి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు

### కేసు నమోదు చేసిన పోలీసులు

కామేపల్లి, మే 30 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్,షేక్ పతే మహమ్మద్ మేకల మల్లిబాబు యాదవ్ లను వ్యక్తిగతంగా అసభ్యకరంగా దూషిస్తూ వాయిస్ మెసేజ్ లు వాట్సాప్ గ్రూపులలో కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన దేవండ్ల సీతారాములు అనే వ్యక్తి పెట్టడం వలన అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి.శ్రీకాంత్ శనివారం తెలిపారు.శుక్రవారం రాత్రి 10 గంటలకు రాంరెడ్డి వెంకట్ రెడ్డి సైన్యం,కామేపల్లి బీసీ వాట్సా ప్ గ్రూపులలో వ్యక్తిగతంగా దూషిస్తూ మెసేజ్ పెట్టడం జరిగిందని పేర్కొంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్ ఫిర్యాదు చేయడంతో అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పి.శ్రీకాంత్ తెలిపారు.కాగా ఈ విషయమై జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్ ను వివరణ కోరగా కొంతమంది కాంగ్రెస్ పార్టీని పలుచన చేయాలని,ఇటీవల మండలాధ్యక్షులుగా నియమితులైన గుజ్జర్లపూడి రాంబాబు సన్మాన కార్యక్రమానికి భారీగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కదిలి రావడం జీర్ణించుకోలేక వ్యక్తిగతంగా ఎదురుగా ఉండి మాట్లాడలేని కొంతమంది ఇలా చేయడం దురదృష్టకరమని అన్నారు.

# మహిళా సంఘాల ప్రగతి తెలంగాణ ఉన్నతి

**- దుమ్ముగూడెం మండలంలో మహిళా శక్తి వారోత్సవాలు**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



క్రాంతి విలాస్ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహిళా శక్తి వారోత్సవాలు దుమ్ముగూడెం మండలంలో శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా లక్ష్మీ ్మ నగరం సర్పంచ్ సరియం రాజమ్మ భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ తహసీల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎం పి డి ఓ వివేక్ రామ్ పాల్గొన్నారుకార్యక్రమాన్ని ఉద్దేశించి తహసీల్దార్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మండలం లో అన్ని అర్హత కలిగిన కుటుంబాలు సంఘాలలో చేరాలని ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు ఎం పి డి ఓ మాట్లాడుతూ సంఘాల ద్వారా కుటుంబాల ఆదాయాలు పెరగాలని,జీవనోపాదుల మెరుగు పడుటకు సెర్ప్ మార్గదర్శకం లో పని చెయ్యాలని సభ్యులకు సూచించడం జరిగింది ప్రభుత్వం ద్వారా జరుగుతున్న మంచి అభివృద్ధి కార్యక్రమాలు




గురించి సభ్యులు సంతోషం వ్యక్తం చేశారుఈ కార్యక్రమం లో బాగంగా ఉత్తమ గ్రామ సంఘాల అధ్యక్షురాలు ను, ఉత్తమ వి ఓ ఏ లను ఉత్తమ లబ్ధిదారులను ఉల్లాస్ కార్యక్రమం లో పనిచేసిన ఉత్తమ వాలంటీర్ లను సన్మానించారు జీవనోపాదుల అభివృద్ధి కొరకు సిఐఎఫ్ రుణం 3,15,000 పంపిణీ చేయడం,బ్యాంకు లింకేజ్ రుణం 90,00,000 పంపిణీ చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఏపిఎం జగదీష్ సి సి లు నరసింహారావు అరుణ అకౌంటెంట్ రాము తదితరులు పాల్గొన్నారు.



# గురుకులాలకు అయినా తిను సరుకులను సరఫరా చేసేందుకు టెండర్లు ఆహ్వానం

**- ఐటిడిఏ పిఓ బి. రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త:

202627 విద్యా సంవత్సరమునకు గాను భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లా లో గల గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్నటువంటి గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గిరిజన వసతి గృహాలు మరియు అన్ని గురుకుల పాఠశాలలకు అవసరమైన కూరగాయలు, అరటిపండ్లు మరియు స్కిన్లెస్ చికెన్ సరఫరా చేయుటకు ఆసక్తి గల అమ్మకందారుల నుండి సీల్డ్ టెండర్లు కోరుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున ఆసక్తి గల అమ్మకందారులు, టెండర్ ఫారం ధర రూ.2,000లు డిమాండ్ డ్రాఫ్ట్ ఉప సంచాలకులు గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఏ భద్రాచలం పేరున ఎస్బిఐ భద్రాచలం నందు చెల్లుబాటు అయ్యే విధంగా సమర్పించి ఈనెల 31.05.2026 నుండి 05.06.2026 వరకు ఉపసంచాలకులు గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఏ భద్రాచలం వారి



కార్యాలయం నుండి టెండర్ ఫారం పొందవచ్చునని, ధారవత్ సొమ్ము కూరగాయాలు రూ.50,000లు పండ్లు, రూ.50,000లు స్కిన్లెస్ చికెన్, రూ.50,000లు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో టెండర్ ఫారంతో పాటుగా టెండరు బాక్స్ నందు, సమర్పించవలసి ఉంటుందని, ఎస్సీ ,ఎస్టీ సరఫరదారులకు దారవత్తు డిపాజిట్లో 20 శాతం రాయితీ కలదని, టెండర్ ఫారాలు జూన్ 5వ తారీఖు సాయంత్రం ఐదు గంటల వరకు సమర్పించాలని ఆయన అన్నారు. పాన్ కార్డు , టిన్ కార్డు నెంటర్లు, స్వంత దుకాణం, బ్యాంక్ ఖాతా కలిగి ఉమ్మడి భద్రాద్రి జిల్లా కు చెందినవారై ఉండాలని, జూన్ 06.06.2026 ఉదయం 11:00 గం. లకు సీల్డ్ టెండర్ తెరచి ప్రాజెక్టు అధికారి, ఐటిడిఏ భద్రాచలం తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

# మనోహరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త:

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో శనివారం శ్రీ సీతారాముల కళ్యాణం మనోహరంగా జరిగింది. అర్చకస్వాములు వేకువ జాముననే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు.ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ. వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా



శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించి పోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



**- ఎస్పిఎఫ్ సిబ్బంది విశిష్ట సేవలు**



శనివారం భద్రాద్రి రామయ్యను దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. ఈ తరుణంలో దివ్యాంగుడైన వృద్ధుడు రామయ్యను దర్శించుకునేందుకు అతి కష్టం మీద పాకుకుంటూ దేవస్థానం లోనికి చేరాడు. ఈ విషయాన్ని గమనించిన ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ శ్రీను చెల్లించాడు. సదరు వృద్ధుడు రామయ్య దర్శనం బయటికి రాగానే వీల్ చైర్ తో సిద్ధంగా ఉండి ఆ వృద్ధుడిని వీల్ చైర్ లో కూర్చోబెట్టుకొని మూసుకుంటూ వెళ్లి దేవస్థానం బయట వరకు చేర్చాడు. ఇది చూసిన దేవస్థానం అధికారులు, మరికొందరు భక్తులు ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ శ్రీను ను అభినందించారు.




# హైదరాబాద్‌లో ఆకట్టుకుంటున్న ఆర్గానిక్ మేళా

**- గిరిజన, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు విశేష ఆదరణ**

**భద్రాచలం,ప్రభాతవార్త:** ప్రకృతి సిద్ధమైన, కల్తీ లేని ఆర్గానిక్






ఉత్పత్తులను పట్టణ ప్రజలకు చేరువ చేయడమే లక్ష ్యంగా హెచ్ఎంటీవీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఐమాక్స్ థియేటర్ ఆవరణలో నిర్వహిస్తున్న ఆర్గానిక్ మేళా విశేష ఆదరణ పొందుతోంది. ఈ మేళాలో భద్రగిరి మార్ట్ మరియు మిల్లెట్ మ్యాజిక్ ఏర్పాటు చేసిన స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ మేళాను సందర్శించిన ట్రైకార్ జీఎం శంకర్రావు, భద్రగిరి మార్ట్ స్టాల్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎస్ హెచ్ జి మహిళా గ్రూపులు, గిరిజన మహిళలు స్వయంగా తయారు చేస్తున్న ఆహార పదార్థాలు, ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఇలాంటి ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ, ప్రకృతి ఒడిలో పండిన సహజ సిద్ధమైన ఉత్పత్తులు, గిరిజన మహిళలు తయారు చేసిన వస్తువులకు పట్టణ ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉంది. వీటిలో ఎటువంటి కల్తీ లేకపోవడంతో ప్రజలు వీటిని ఎంతో ఆసక్తిగా కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా, స్టాల్ నిర్వాహకులకు పలు సూచనలు చేస్తూ.. మేళాకు వచ్చే వినియోగదారులకు ఈ ఆర్గానిక్ ఉత్పత్తుల ప్రత్యేకతలను, వాటి వినియోగం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా శంకర్రావు, తన సిబ్బందితో కలిసి మిల్లెట్ బిస్కెట్లు, జిసిసి ఉత్పత్తులు, ఇతర ఆర్గానిక్ నిత్యవసర సరుకులను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో భద్రగిరి మార్ట్ భద్రాచలం సిబ్బంది భూదేవి, శివ, మంగవేణి, సమ్మక్క, లలిత తదితరులు పాల్గొన్నారు.




# అందుబాటులో సబ్సిడీ విత్తనాలు

చర్ల,మే30,( ప్రభాతవార్త ):

సొసైటీలో రైతులకు తెలంగాణ ప్రభుత్వం 50 రాయితీ పై జీలుగు విత్తనాలు (30. కేజీ) 133 బస్తాలు, పిల్లిపెసర (20.కేజీ) 25 బస్తాలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ పరుచూరి రవికుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం నుండి సంఘ కార్యాలయంలో విత్తనములు పంపిణి ప్రారంభించుచున్నాము. రైతులు తమ యొక్క పట్టా పాసు పుస్తకము మరియు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని తెలంగాణ ప్రభుత్వం 50 రాయితీ పోను వీటి ధర జీలుగు (30. కేజీ) ల బస్తా రూ. 2452/ లు పిల్లిపెసర (20.కేజీ)ల బస్తా రూ. 1995 లు ధర చెల్లించి తీసుకోవాలని సూచించారు.

# అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు

**అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జీ**





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త మే:** మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహించడం అదృష్టంగా భావించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు కాదని, ఆరోగ్యరీత్యా విరమణ మాత్రమేనని జిల్లా అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జీ అన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మామిడాల ప్రకాష్ పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, 61 సంవత్సరాల వయస్సు పూర్తైన అనంతరం జిల్లా స్థాయి అధికారి నుంచి అటెండర్ వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ పొందాల్సి ఉంటుందని తెలిపారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.గతంతో పోలిస్తే ప్రస్తుతం పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు వివిధ సంక్షేమ, ఆర్థిక ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు విధులు నిర్వహించే క్రమంలో ప్రజల మన్ననలు పొందడం గొప్ప విషయమని, అదే ప్రభుత్వ ఉద్యోగికి నిజమైన గౌరవం, సంతృప్తిని అందిస్తుందని అన్నారు.అత్యుత్తమ సేవల ద్వారానే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని, ఉద్యోగంలో చూపే అంకితభావం, నిబద్ధతే ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని చెప్పారు. ప్రతి ఉద్యోగి కష్టపడి, ఇష్టపడి బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు.పదవీ విరమణ అనంతరం ఉద్యోగుల జీవితంలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని, ఆరోగ్యం మరియు ఐశ్వర్యం జీవితంలో అత్యంత ముఖ్యమైనవని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందుతున్న మామిడాల ప్రకాష్ ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పుడమికి నిప్పు పెడితే... చట్టం చుట్టేస్తుంది!

**ఇక ఉపేక్ష లేదు.. డ్రోన్ నిఘాతో పస్రా పోలీసుల ఉక్కుపాదం**

**రైతుకు రైతే శత్రువు.. ఆరు ఎకరాల పామ్ ఆయిల్ సాగు బుగ్గి**

**పసర సి. ఐ., ఎస్.ఐ. మండల రైతులకు రెండవసారి హెచ్చరిక**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** వరి కొయ్యలకు నిప్పు పెట్టే రైతులపై పస్రా పోలీసులు ఉక్కుపాదం మోపనున్నారు. "పుడమికి నిప్పు పెడితే చట్టం చుట్టేస్తుంది. ఇక ఉపేక్షించేది లేదు" అంటూ సీఐ దయాకర్, ఎస్ఐ తాజుద్దీన్ రెండవసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.వరి కోతల తర్వాత కొందరు రైతులు పొలాల్లో కొయ్యలకు నిప్పు పెడుతుండటంతో పక్క పొలాలకు మంటలు వ్యాపిస్తున్నాయి. దీంతో బోరు మోటర్లు, స్టార్టర్లు, పైపులైన్లు పూర్తిగా దెబ్బతిని కాలిపోతున్నాయి. లక్షలు పెట్టి వేసుకున్న బోర్లు, మోటర్లు ఒక్క నిమిషంలో బుగ్గిపాలవుతుండటంతో బాధిత రైతుల ఆవేదన మామూలుగా లేదు. "మా పొలం తగలబడకపోయినా.. పక్కోడి నిప్పు మా బతుకును కాల్చేస్తోంది" అంటూ రైతులు కన్నీరు పెడుతున్నారు.ఆరు ఎకరాల పామ్ ఆయిల్ బుగ్గి: గత 20 రోజుల క్రితమే మండలంలో ఒక రైతు వరి కొయ్యలకు పెట్టిన నిప్పు.. చల్వాయి, రాంనగర్ గ్రామాలలోపక్కనే ఉన్న ఆరు ఎకరాల పామ్ ఆయిల్ సాగుకు వ్యాపించి పూర్తిగా బుగ్గి అయిపోయింది. లక్షల్లో నష్టం వాటిల్లడంతో ఆ రైతు కోలుకోలేని దెబ్బతిన్నాడు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. "ఒక్క అగ్గిపుల్లతో పొలం శుభ్రం చేసుకోవాలనే ఆలోచనతో రైతు చేస్తున్న పని.. చివరకు రైతుకే శత్రువుగా మారుతోంది. రైతుకు రైతే శత్రువు అవుతున్నాడు" అని సీఐ దయాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి కొయ్యలు తగలబెట్టడం వల్ల భూమిలోని సూక్ష్మజీవులు, వానపాములు మాడి మసై పోతున్నాయని, భూసారం పూర్తిగా దెబ్బతింటోందని తెలిపారు. పైగా విష వాయువులతో గాలి కలుషితమై శ్వాసకోశ వ్యాధులు ప్రబలు తున్నాయన్నారు. పంట వ్యర్థాలు తగలబెట్టడం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనల ప్రకారం నేరమని ఎస్ఐ తాజుద్దీన్ స్పష్టం చేశారు. "ఇప్పటివరకు అవగాహన కల్పించాం, హెచ్చరికలు జారీ చేశాం. ఇకపై ఉపేక్షించేది లేదు. ఎవరైనా వరి కొయ్యలు తగలబెడితే స్పాట్‌లోనే కేసు నమోదు చేస్తాం. 2 ఎకరాల లోపు ..2,500, 5 ఎకరాల వరకు ..5,000, ఆ పైన ..15,000 జరిమానాతో పాటు క్రిమినల్ కేసులు పెడతాం" అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.పోలీస్ శాఖతో పాటు రెవెన్యూ, వ్యవసాయ శాఖలతో సమన్వయం చేసుకుని ప్రతి గ్రామంలో నిఘా పెంచామని తెలిపారు. డ్రోన్ కెమెరాలతో పాటు గ్రామాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వరి గడ్డిని తగలబెట్టకుండా పశువుల మేతగా, వర్మీ కంపోస్టుగా మార్చుకోవాలని రైతులకు సూచించారు."రైతన్నా ఆలోచించు.. నువ్వు పెట్టే నిప్పు నీ బిడ్డ ఊపిరినే తీస్తోంది, పక్కోడి బతుకును కాల్చేస్తోంది. పుడమిని కాపాడుకుందాం" అని పోలీస్ అధికారులు పిలుపునిచ్చారు.

# మహిళా సంఘాలకు రుణ మేళా

**గ్రామీణ బ్యాంక్ 29 సంఘాలకు 2కోట్ల 48లక్షలు**

**స్టేట్ బ్యాంక్ 18 సంఘాలకు 1కోటి 5లక్షలు**

**బ్యాంకు రుణాలు పంపిణీ..**

**వెంకటాపురం ప్రభాతవార్త** వెంకటాపురం మండల కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన( 99) రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో సెర్ప డీ ఆర్ డీ ఏ ద్వారా స్వయం సహాయ సంఘాలకు రుణ మేళా కార్యక్రమ నిర్వ హించారు. వెంకటాపురం గ్రామీణ బ్యాంక్ 29 మహిళా సంఘాలకు 2 కోట్ల, 48లక్షలు, స్టేట్ బ్యాంకు 18,సంఘా లకు 1కోటి, 5లక్షల బ్యాంకు రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిడివో,బ్యాంకు మేనేజర్లు, ఏ పి ఎం, మాట్లాడుతూ.. మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు జీవనోపాధి పెంపుదలకు వాడుకోవాలని తెలిపారు. సక్రమంగా యూనిట్లు నెలకొల్పి ఆదాయం పెంచుకొని నెల వారిగా సక్రమంగా రుణాలు చెల్లించాలని తెలియజేసారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాలు మే 25నుంచి 30వరకు జరగాయని ఈ రోజు చివరి షెడ్యూల్ అని తెలిపారు.మండలంలో అన్ని గ్రామాలలో మహిళా సంఘ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘం సభ్యులకు ఇచ్చే సంక్షేమ పథకాలు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, కోటి మంది మహిళలకు కోటి చీరలు, ప్రతి మండలానికి బస్సు, అక్షర మాల, తెలంగాణ ప్రగతి గురించి ప్లకార్డ్స్ ప్రదర్శించి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎంపిడివో జమ్మిలాల్, ఏ పి ఎం అప్పారావు, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తాటి సరస్వతి, గ్రామీణ బ్యాంకు మేనేజర్ రత్నాకర్, స్టేట్ బ్యాంకు మేనేజర్ నిమ్మ బుచ్చయ్య, సిసి శంకరమ్మ, వెంకటనర్సమ్మ, సమ్మయ్య, ఎం ఎం ఎస్ కోశాధికారి పూనెం ఉషారాణి, మండల సమాఖ్య సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# వెంకటాపురం మండలానికి రెండు పూర్వ ప్రాథమిక పాఠశాల మంజూరు

**మండల విద్యాశాఖ అధికారి జి వి వి సత్యనారాయణ**



**వెంకటాపురం ప్రభాతవార్త** వెంకటాపురం మండలానికి 2006 2007 విద్యా సంవత్సరానికి రెండు పూర్వ ప్రాథమిక పాఠశాలలు మంజూరైనట్లు మండల విద్యాశాఖ అధికారి జి వి వి సత్యనారాయణ ప్రకటనలో పేర్కొన్నారు. వెంకటా పురం , పాత్రాపురం గ్రామాలలో ఈ పాఠశాలలు మంజూరి అయినట్లు తెలియజేశారు. మూడు సంవత్సరాలు నాలుగు సంవత్సరాలు నిండిన విద్యార్థినులు ఈ పాఠశాలలో విద్య అభ్యసించవచ్చని తెలిపారు. ఈ పూర్వ ప్రాథమిక పాఠశాలలో ఆయా గ్రామాలలో ఉన్న ప్రాథమిక పాఠశాలల పరిధిలోని నిర్వహణ ఉంటుందని అన్నారు. ఈ పూర్వ ప్రాథమిక పాఠశాలలో మంజూరు పట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్ష వ్యక్తం చేశారు. ఇప్పటికే బెస్త గూడెం ఏదిరా గ్రామాలలో పూర్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా నర్సరీ ఎల్కేజీ యుకేజీ తరగతులు అందుబాటులోకి వస్తున్నాయని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థినుల తల్లిదండ్రులకు తెలిపారు.

# మిత్రుడి కుటుంబానికి భరోసా ఇచ్చిన స్నేహితులు.

**మల్లంపల్లి, ప్రభాతవార్త:** చిన్ననాటి స్నేహం ఎంత గొప్పదో మరోసారి నిరూపించారు కొంతమంది చిన్ననాటి స్నేహితులు తమతోపాటు చదువుకున్న మిత్రుడు ముకిడే రవి తండ్రి ముకిడే రాజేశ్వరరావు ఇటీవల వడదెబ్బ కారణంగా మృతి చెందడంతో ఈ సమయంలో మిత్రుడు రవి కుటుంబాన్ని పరామర్శించిన చిన్ననాటి స్నేహితులు, వారికి ధైర్యం చెబుతూ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కుటుంబానికి అండగా నిలవాలని భావించిన స్నేహితులు, తమ వంతుగా రూ.9,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంక్షోభ సమయంలో తోడుగా నిలవడం స్నేహితుల బాధ్యత అని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తు రమేష్, చంద్ర చారి, మూల గణేష్ రెడ్డి, చిట్టి రెడ్డి జలపతి రెడ్డి, చెరుకుపల్లి రాజకుమార్ రెడ్డి, తుత్తూరు మహేందర్, గోరంటల రాజు, గొర్రె మహేందర్, కుసుమ వేణుగోపాల్, మామిడి చెట్టి రాజేందర్, తిరుపతి గౌస్ పల్లి, కందకట్ల నరేష్, మోత్కూరి రాజు, మూడేళ్ల అశోక్, బొమ్మెన రాజయ్య, రేణికుంట్ల సురేష్, కొడారి గణేష్, లల్లీ చోటు మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కండక్టర్ మృతి



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** మండలంలోని పాలంపేట గ్రామానికి చెందిన కండక్టర్ మూల వేణు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మూల వేణు మహబూబాబాద్ డిపోలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు కాళేశ్వరం లోని సరస్వతి అంత్య పుష్కరాలలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్న వేణు శుక్రవారం సాయంత్రం తన మొబైల్ ఫోన్ పోవడంతో మరో కండక్టర్ తో కలిసి టూవిలర్ పై కాటారంలో కొత్త ఫోన్ కొనుక్కుని తిరిగి వస్తున్న క్రమంలో కాళేశ్వరం సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనగా కిందపడి తలకు బలమైన గాయాలు కాగా అక్కడి నుంచి అంబులెన్స్ లో ఎంజీఎం ఆస్పత్రికి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు కాగా గతంలో మృతుడి తండ్రి మూల సుధాకర్ కండక్టర్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతిచెందారు వేణు మరణం తో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య, తల్లి, తమ్ముడు ఉన్నారు.

# ఏరియా వర్క్ షాప్ జనరల్ అసిస్టెంట్ మల్లికార్జున్కు సన్మానం...



రుద్రంపూర్, మే 30 ప్రభాతవార్త: సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా లోని ఏరియా వర్క్ షాప్ లో జనరల్ అసిస్టెంట్ పనిచేస్తున్న పొగాకు మల్లికార్జున్ కు శనివారం పదవి విరమణ సందర్భంగా ఏరియా వర్క్ షాప్ ఉద్యోగులు, అధికారులు, యూనియన్ మిత్రులు ఘనంగా సన్మానించారు. ఏరియా వర్క్ షాప్ లో జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ 33 సంవత్సరాలు సుదీర్ఘంగా సింగరేణి సంస్థలో పని చేసి ఆదివారం రోజు నపదవి విరమణ పొందుతున్న పొగాకు మల్లికార్జున్ సిలువ కప్పి సత్కరించారు. ఏరియా వర్క్ షాప్ నందు వర్క్ షాప్ హెచ్.ఓ.డి జే క్రిస్టఫర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్,వర్క్ షాప్ ఇంజనీర్స్ టి.అనిల్, ఏ.ఉపేందర్ బాబు, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాషా, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి మధు కృష్ణ.లు పాల్గొని వారు మాట్లాడుతూ... వర్క్ షాప్ స్టోర్స్ నందు 33 సంవత్సరాలుగా వృత్తినే దైవంగా భావిస్తూ విధి నిర్వహణలో అలసట లేకుండా క్రమశిక్షణతో అంకిత భావంతో పనిచేసి అధికారుల ఉద్యోగుల మన్ననలు పొందారు, స్టోర్స్ నందు టెక్నీషియన్లకు ఉద్యోగులకు అవసరమైన టూల్స్, షూస్, క్లాత్, ఏదైనా సరే ఇన్ టైం( వారి పీరియడ్) వచ్చే సరికి వారికి అన్ని అందజేసేవారు, స్టోర్స్ ని చాలా సుందరీకరణగా ఏ వస్తువు ఎక్కడ పెట్టాలో అక్కడ పెట్టి వారు చాలా క్లీన్ గా నీట్ గా ఉంచేవారు, ఉద్యోగులకు ఏదైనా అవసరం ఉన్నప్పుడు వారి సలహాలు సూచనలు ఇచ్చేవారు, వారు రిటైర్మెంట్ అనంతరం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యలతో, కుటుంబ సభ్యులతో సుఖంగా ఉండాలని ఈ సందర్భంగా తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్, బి.వెంకట్రాం, యు.రమేష్ బాబు , భానుచందర్, ఎస్డి.యాకుబుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ జాన్ కెనడి,మెంగని అశోక్,బొజ్జ వెంకటస్వామి,శ్రీకాంత్ శర్మ, ప్రసాద్, మేకల గిరిబాబు, కాసర్ల మోహన్, సత్యనారాయణ, శ్రీమన్నారాయణ, పరశురాం, గోపీనాథ్ చందులాల్, బి.గోపాల్, చంద్రశేఖర్, అధర్, బాబుదిన్, ప్రభాకర్, ఎండి రహీం, సలిగంటి శ్రీనివాస్, కిరణ్ కుమార్, కొప్పుల కుమార్, ఖాజా పాషా, నరేష్, రాజయ్య, బింగి గోపాల్, రెడ్డి బాలరాజు, టీ.రాజు, పి ఆర్ సి రెడ్డి, రమేష్, బెల్లంకొండ, నరసింహారావు, శ్రీనివాస్, దుర్గ ప్రసాద్, హరీష్, గుమ్మడి వీరయ్య, చిరంజీవి, వెంకటేశ్వర్లు, సముద్రాల శ్రీనివాస్, గోపి,సమ్మయ్య, వెంకటేశ్వరరావు, బండి సంపత్, గౌస్ మహమ్మద్, జీవిఎల్ డి సమ్మయ్య, అజ్మీర కిషన్, ఎస్కే రియాజ, మోహన్లాల్, యేసు రత్నం, నరేందర్, వానంతిక, ఉమా స్పందన, సంధ్యారాణి, శ్రీనివాస్, శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు, ఆల్ ట్రేడ్ ఫ్రెండ్స్ లు, డిఎల్ఆర్ కార్మికులు, మిత్రులు, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎస్ఓటు జిఎంకు పదవీ విరమణ సన్మానం



రుద్రంపూర్, మే 30 ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియా ఎస్ఓటూ జిఎం గా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందుతున్న జీవి కోటిరెడ్డిని ఎస్ అండ్ పిసి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఉద్యోగ జీవితంలో అంకితభావం క్రమశిక్షణ నిబద్ధతతో విధులు నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారని సంస్థ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్ అన్నారు. పదవి విరమణ పొందిన ఎస్ఓటు జిఎం కు శాలువా కప్పి సత్కరించారు. పదవి విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమే కానీ ఆయన సంపాదించిన గౌరవం అనుభవం సత్సంబంధాలకు ముగింపు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, రాంబాబు, జూనియర్ ఇన్స్పెక్టర్ కామరాజు, షిఫ్ట్ జమ్మిదార్ కమల్ సింగ్, సెక్యూరిటీ గార్డులు హనోకు రాజు, త్రిపాఠి, మల్లికార్జున్, సురేష్, విజయ్, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్లు నూకరాజు, దినేష్ యాదవ్, కామేష్, మురళి, చంటి పాల్గొన్నారు.

# పుష్కరాల ఏర్పాట్లపై సమగ్ర చర్యలు చేపట్టాలి

## - దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్




కొత్తగూడెం, మే 30 ప్రభాతవార్త: వచ్చే ఏడాదిలో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలు విజయవంతంగా నిర్వహించేందుకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ సమగ్ర చర్యలు చేపట్టాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో కలిసి గోదావరి పరివాహక జిల్లాల కలెక్టర్లతో గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ... పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికలతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా స్నాన ఘాట్ల అభివృద్ధి, రహదారి సదుపాయాలు, పార్కింగ్ ఏర్పాట్లు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్నాన ఘాట్ల వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని సూచించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు తమ పరిధిలో చేపట్టాల్సిన పనుల పురోగతిని నిరంతరం సమీక్షి స్తూ, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని పుష్కరాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. అందిన ప్రతిపాదనల మేరకు ప్రాధాన్యత పనులకు అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... గోదావరి పుష్కరాల నిర్వహణకు సంబంధించి ఇరిగేషన్, ఆర్ బి, పంచాయతీరాజ్, దేవాదాయ శాఖల ద్వారా చేపట్టనున్న పనులను వివరించారు. ఘాట్ల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల విస్తరణ, నూతన రహదారుల నిర్మాణం తదితర పనులకు సంబంధించి ఆయా శాఖల ద్వారా ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపినట్లు తెలిపారు. అదనంగా అవసరమైన రహదారులు మరియు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను కూడా ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో భద్రాచలం దేవస్థానం ఈవో దామోదర్ రావు, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి , సీపీఓ సంజీవరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి గుండ్లరేవు సర్పంచ్ చంద్రబాబు ఆర్థిక సహాయం



జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 30: మండల పరిధిలోని గుండ్లరేవు గ్రామ పంచాయతీ రాంపురం తండా గ్రామానికి చెందిన మాలోతు పదతిలాల్ ఇటీవల కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించాడు. మృతుడు నిరుపేద కుటుంబానికి చెందిన వాడు కావడంతో బాధిత కుటుంబాన్ని ఆదుకుని పలువురు మానవతను చాటుకున్నారు. ఈనేద్యంలోనే శనివారం గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్య చంద్రబాబు, ఉపసర్పంచ్ బానోతు రామకృష్ణ ఆధ్వర్యంలో మృతుని భార్య మాలోతు జ్యోతి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బోడా కృష్ణ, మాలోతు హరిలాల్, బానోతు రామచంద్రు, మాను, లాలు, పిచ్చమ్మ, యలమంద భూక్య రవి, వెంకట్, భూక్య నాను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

## - సిపిఐ, ఎంఎల్, న్యూడెమోక్రసీ జిల్లా నేత గౌని నాగేశ్వరరావు

జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 30: కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు ఆరోపించారు. అంతేగాక వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసమే కేంద్ర ప్రభుత్వం నూతన చట్టాలను తీసుకొస్తుందని అన్నారు. మండల పరిధిలోని వీరభద్రాపురం గ్రామంలో ఆ పార్టీ మండల మహాసభ కల్తి రామన్న అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు.మహాసభకు ముందుగా కల్తి రామన్న జెండా ఆవిష్కరణ చేయగా, వల్లోజు రమేష్, గోపి నివేదికను ప్రవేశ ప్రవేశపెట్టారు. జూన్ 2న బూర్గంపాడు మండలం సారపాకలో జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్తి నరసింహారావు, రామన్న, కూరాకుల నరసింహారావు, నరేష్,, సురేష్, లక్ష్మయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియ విజయవంతం

## - సొసైటీ చైర్మన్ కొమ్మినేని పాండురంగారావు

జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 30: జూలూరుపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ( పిఎసిఎస్ ) ఆధ్వర్యంలో గత 20 రోజులుగా చేపట్టిన మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని సొసైటీ చైర్మన్ కొమ్మినేని పాండురంగారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరకే కొనుగోలు చేశామని ఆయన పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన 29866 బస్తాలు,14933 క్వింటాలు మొక్కజొన్న నిల్వలను ఆలస్యం చేయకుండా, తక్షణమే గోదాములకు తరలించేందుకు కృషి చేసిన జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ తహసీల్దార్ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సిబ్బందిని అభినందించారు. వాతావరణ మార్పులు, వర్షాల ముప్పును దృష్టిలో ఉంచుకుని, లోడింగ్ మరియు రవాణా ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా వంద శాతం త్వరితగతిన తరలించి ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పేమెంట్స్ ప్రక్రియ కూడా వేగవంతం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# పోడు భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించాలి

## - ఎంపీడీవో రవికి అనంతారం పోడు రైతులు వినతి

జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 30: మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన పోడు రైతులు శనివారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవికి సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. సాగు చేసుకుంటున్న పోడు భూములలో ఐటీడీఏ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు బోర్లు వేయించి ఇవ్వాలని కోరారు. అనంతారం గ్రామ సర్పంచ్ కొర్సా రమేష్ ఆధ్వర్యంలో సుమారు 19 మంది పోడు రైతులు ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తులను అందజేశారు. దశాబ్దాలుగా నమ్ముకుని సాగు చేసుకుంటున్న భూములకు నీటి వసతి, కరెంట్ లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఐటీడీఏ నిధుల ద్వారా బోర్లు, విద్యుత్ లైన్లు మంజూరు చేసి తమను ఆదుకోవాలని రైతులు ఎంపీడీఓను కోరారు. వీరి వినతులపై ఎంపీడీఓ సానుకూలంగా స్పందించారు. అర్హులైన పోడు రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం న్యాయం జరిగేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు

# సత్యనారాయణపురంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి పర్యటన

ఎర్రుపాలెం, మే 30, ప్రభాతవార్త:

ఎర్రుపాలెం మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు శనివారం జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి పర్యటించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రైతులతో సమావేశమైన ఆయన జమలాపురం రెవిన్యూ సర్వేనెంబర్ 58లో పాస్ పుస్తకాలు రాని అర్హులైన రైతుల వివరాలను స్వయంగా పరిశీలించారు.వారి వద్ద ఉన్న ఆధారాలతో పాటుగా రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరలోనే వారికి పాస్ పుస్తకాలు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎలిజబెత్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేమిరెడ్డి



సుధాకర్ రెడ్డి, సర్పంచ్ లు బండ్ల రాణి, బొగ్గుల గోవర్ధన్ రెడ్డి,ఆర్ ఐ రవికుమార్, నాయకులు గుడేటి బాబురావు, యన్నం పిచ్చిరెడ్డి, బొగ్గుల శ్రీనివాసరెడ్డి,బండ్ల ఆత్మ ప్రసాద్,కర్నాటి సుధాకర్ రెడ్డి, శీలం వరప్రసాద్, పిట్టల శివయ్య, రైతులు పాల్గొన్నారు.




# రూ.50 లక్షలతో సీసీ రోడ్డు పనులకు చైర్పర్సన్ భూమి పూజ...

## - పాల్గొన్న కమిషనర్ కౌన్సిలర్లు డెవలప్మెంట్ కమిటీ సభ్యులు నాయకులు



మధిర మే 30 ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ లో రూ 50 లక్షల అంచనాతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు శనివారం చైర్పర్సన్ సామినేని సుజాత రామనాథం భూమి పూజ చేశారు.నందిగామ బైపాస్ రోడ్డు నుండి ముస్లిం ఖబర్స్థాన్ కి వెళ్లే మార్గాన్ని సిసి రోడ్డుగా నిర్మించనున్నారు. సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ అభివృద్ధి కి కోట్లాది రూపాయల నిధులతో మోడల్ మున్సిపాలిటీగా తీర్చి దిద్దేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలోవైస్ చైర్మన్ కోన ధని కుమార్ , కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ వార్డు కౌన్సిలర్లు దోర్నాల శిరీష , బోడెపుడి రేవతి , షేక్ రషీదున్ , నకిరికంటి రాజ్యలక్ష్మి , వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, ములకలపల్లి వినయ్ కుమార్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం , వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , బెజవాడ రవిబాబు, రంగా శ్రీనివాసరావు , పారుపల్లి విజయకుమార్ , మిర్యాల వెంకటరమణ గుప్తా టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ తలుపుల వెంకటేశ్వరరావు , కాంగ్రెస్ నాయకులు సామినేని రామనాథం , కరివే సుధాకర్ , దోర్నాల వెంకట రవి , నకిరికంటి గోవిందు , పులిబండ్ల చిట్టిబాబు , సిద్ధంశెట్టి సందీప్ , ముస్లిం మైనార్టీ నాయకులు ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ బదిలీ



మధిర మే 30 ప్రభాతవార్త :

మధిర మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ బదిలీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 91 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ శనివారం సాయంత్రం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉత్తర్వులు జారీ చేసింది. మధిర కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న సంపత్ కుమార్ మల్కాజ్గిరి కార్పొరేషన్ కు బదిలీ అయ్యారు ఆయన స్థానంలో గ్రూప్ వన్ ఆఫీసర్ గా ఉక్నే.శామ్యూల్ బెనిడిక్ట ఇజ్రాయిల్ పాల్ కు పోస్టింగ్ ఇచ్చారు. మధిర మున్సిపల్ కమిషనర్గా విధుల్లో చేరిన నాటినుండి పట్టణంలో పారిశుద్ధ్య చర్యలతో పాటు పర్యావరణ అంశంలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటూ తనదంటూ ప్రత్యేక విధానాలను అమలు చేస్తూ బాధ్యతలు నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికలకు ముందు ఎన్నికల తర్వాత పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రత్యేకించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల నిర్వహణ వ్యవహారాలపై కొనసాగుతున్న నిర్వాహక సంస్థ అలసత్వం గడచిన కొంతకాలంగా పర్యవేక్షణ నిర్వహించాల్సిన అధికారులకు తలనొప్పిగా మారింది. ఈ అంశంపై అసంతృప్తిగా ఉన్న డిప్యూటీ సీఎం ఇటీవల అధికార పార్టీకి చెందిన నాయకుడు తన వ్యక్తిగత ప్రాబల్యం కోసం చేసిన ఫిర్యాదు ఈయన బదిలీకి కారణమైందని బదిలీ ఉత్తర్వులు వెలువడిన క్రమంలో పట్టణంలో చర్చ కొనసాగడం గమనార్హం. బదిలీ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ అభినందనలు తెలిపారు.

# 7 గురు గ్రామ పంచాయతీ కార్యదర్శులు బదిలీ

## - బదిలీ ఉద్యోగులకు ఎంపీడీవో కార్యాలయంలో సన్మానం

జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 30:



ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఉన్నతాధికారులు జిల్లాలోని పలు గ్రామ పంచాయతీల కార్యదర్శులకు సాధారణ బదిలీ ప్రక్రియ నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలో పనిచేస్తున్న 7గురు కార్యదర్శులకు స్థానచలనం కలిగింది.కొమ్ముగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ చుంచుపల్లి మండలం బాబు క్యాంప్ గ్రామపంచాయతీకి, కాకర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి భూక్య నానిబాబుకు ములకలపల్లి మండలం పాతగంగారం గ్రామ పంచాయతీకి, బోజ్యాతండా గ్రామ పంచాయతీ కార్యదర్శి తుమ్మల వెంకన్నకు చండ్రుగొండ మండలం దామరచర్ల గ్రామ పంచాయతీకి, బేతాళపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ కు దమ్మపేట మండలం మందలపల్లి గ్రామ పంచాయతీకి, కరివారిగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి జర్పుల షామిలి జూలూరుపాడు మండలం జూలూరుపాడు గ్రామ పంచాయతీకి బదిలీ అయ్యారు. వీరితోపాటు అన్నపురెడ్డిపల్లి మండలం నుంచి డిప్యూటేషన్ పై జూలూరుపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఖాదర్ మియా ఏనుకూరు మండలం, పడమట నర్సాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి హారికకు ములకలపల్లి మండలం చాపరాలపల్లి గ్రామ పంచాయతీకి బదిలీ జరిగింది. కార్యాలయంలో డిప్యూటేషన్ పై పని చేస్తున్న రికార్డ్ అసిస్టెంట్ మురళికృష్ణకు గుండాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ జరిగింది. కాగా బదిలీపై వెళ్తున్న ఉద్యోగులను ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాళ్లూరి రవి, ఎంపీవో తులసీరామ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు ఆన్లైన్ మోసాలకు గురి కావద్దు

## - టౌన్ ఏసీపీ రమణమూర్తి

ఖమ్మం అర్బన్,మే 30(ప్రభాతవార్త):

ఖమ్మం పట్టణ ప్రజలు ఆన్లైన్ మోసాలకు గురి కావద్దని టౌన్ ఏసీపీ రమణమూర్తి వెల్లడించారు. శనివారం ఖమ్మం పట్టణంలోని ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ నందు సైబర్ మోసం సంబంధించి కేసు నమోదు అయినదని తెలిపారు.వివరాలు వెల్లడిస్తూ..పిర్యాదులో బాధితుడు ఖమ్మం అర్బన్ పరిధిలోని బాలాజీనగర్కు చెందిన వ్యక్తి తన యొక్క బ్యాంకు ఖాతా నుండి అనధికారికంగా డబ్బుల ను సైబర్ మోసాగాలు మాయం చేసినట్లు ఫిర్యాదు నమోదు చేశామను వెల్లడించారు . ఫిర్యాదు దారుడి కథనం ప్రకారం, బాధితుడికి ఒక మొబైల్ నంబర్ నుండి మోసపూరితమిన ఆర్టీవో ఏపీకే ఫైల్ పంపబడింది. ఆ ఫైల్ను ఓపెన్ చేసిన తర్వాత మొబైల్ ఫోన్ హ్యాక్ అయినట్లు భావిస్తున్నారు. అనంతరం, తన బ్యాంకు ఖాతా నుండి సుమారు ..34,700/ అనధికారికంగా లావాదేవీలు జరిగినట్లు పేర్కొన్నారు. పర్యవసానంగా తాను అట్టి మొత్తాని కోల్పోయినాడు. ఇట్టి లావాదేవీల సమాచారం వచ్చిన వెంటనే బాధితుడు బ్యాంక్ కస్టమర్ కేర్ను సంప్రదించి, ట్రాన్సాక్షన్లను నిలిపివేయాలని కోరినట్లు తెలిపారు. వెంటనే ఖానాపురం హవేలి పోలీస్ వారిని సంప్రదహించగా వారు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ సెంటర్ 1930 కు ఫోన్ చేసి పిర్యాదు నమోదు చేసి ఇట్టి విషయం పై ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ నందు క్రై . నేం.290 /2026 గ్ర్/. 318(4) బి న్ స్ 66డీ ఐటీ యాక్ట్ క్రింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహిస్తునట్లు గా ఖానాపురం హవేలి పోలీస్ వారు తెలిపినారు ,

### ప్రజలకు విజ్ఞప్తి:

ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సూచనలు చేస్తూ..ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, నిరుద్యోగులను, ఇంట్లో ఉండే ఆడవారు ను మరియు ఇతరులకు అధిక లాబాలు వస్తాయని పెట్టుబడులు పెట్టాలని వారిని ప్రలోభ పెట్టి అమాయక ప్రజల బ్యాంక్ ఖాతాల నుండి వారి ప్రమేయం లేకుండా సైబర్ నెరస్తూ లు డబ్బు లను వారి ఖాతాల కు మళ్లిస్తునారు కావున పెట్టు బడులు పెట్టే ముందు వాస్తవికతను పరిశీలించి పెట్టు బడులు పెట్టాలని మరియు అనధికారిక ఏపీకే ఫైల్స్ ను క్లిక్ చేయవదు సైబర్ నెరగాలు ఇతర మార్గాల ద్వారా బాధితుల బ్యాంక్ ఖాతాలు ఖాళీ చేస్తారు కావున అప్రమత్తంగా వుంటే ఇట్టి సైబర్ నేరాల ను నీయంత్రించ వచ్చు అని ప్రతి ఒక్కరూ ఇట్టి సైబర్ నేరాల పై అవగాహన తో వ్యవహరించలని పోలీస్ తెలిపారు.

# కంకాలవాగు వద్ద గంజాయి పట్టివేత

## ఐదుగురు అరెస్ట్.. ఒకరు పరార్

**వెంకటాపురం ప్రభాత వార్త మే30:** వెంకటాపురం పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారంతో నిర్వహించిన తనిఖీల్లో 3.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. శనివారం ఉదయం భద్రాచలం నుంచి హైదరాబాద్ వైపు గంజాయిని తరలిస్తున్నారన్న సమాచారంతో ఎస్ఐ తిరుపతిరావు సిబ్బంది, క్లూస్ టీం, పంచులతో కలిసి వెంకటాపురం మండలం వాజేడు రహదారిలోని కంకాలవాగు సమీపంలో నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో చర్ల వైపు నుంచి వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు అనుమానంతో ఆపేందుకు ప్రయత్నించగా, ఒక వాహనంపై వెనుక కూర్చున్న వ్యక్తి పోలీసులను గమనించి సమీపంలోని పామాయిల్ తోటలోకి పారిపోయాడు. అప్రమత్తమైన పోలీసులు రెండు వాహనాలపై ఉన్న మరో ఐదుగురిని అదుపులోకి తీసుకుని విచారించగా, వారి వద్ద గంజాయి ఉన్నట్లు అంగీకరించినట్లు తెలిపారు.పంచుల సమక్షంలో నిర్వహించిన తనిఖీల్లో వారి వద్ద నుంచి 3.5 కిలోల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.1.75 లక్షలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పట్టుబడిన వారి వివరాలు వంగ భరత్ సాయి (24), మైలారం గ్రామం, రాయపర్తి మండలం, వరంగల్ జిల్లా,బొడ్డు నితిన్ (24), కొత్తవాడ, ఆటోనగర్, వరంగల్,ఎల్లబోయిన సన్నీ (22), కొత్తవాడ, ఆటోనగర్, వరంగల్,పొట్లూరి వేధపాణి అలియాస్ సంతోష్ (19), చల్వాయి గ్రామం, గోవిందరావుపేట మండలం, ములుగు జిల్లా .. కొండగొర్ల కొమురయ్య (23), ఉప్పేడు వీరాపురం గ్రామం, వెంకటాపురం మండలం, ములుగు జిల్లా. పోలీసులను గమనించి పరారైన వ్యక్తి సచిన్ ఆర్యన్గా గుర్తించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రిసీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం

**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త ::** మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్ ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క చిత్రపటాలకు శనివారం పాలాభిషేకం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన డైరెక్ట్ ఫండ్ ట్రాన్స్ఫర్ టు పంచాయతీస్(జనరల్ ఫండ్) ఇంతకముందు గ్రామపంచాయితీ నిధులు ఏస్టీవో ద్వారా తీసుకుని చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజాప్రతినిధులు,ఇప్పుడు జనరల్ ఫండ్ లను నేరుగా గ్రామపంచాయతీ అకౌంట్ లలో వేస్తూ కార్యదర్శి,సర్పంచ్,ఉప సర్పంచ్ లకు డైరెక్ట్ చెక్ ద్వారా తీసుకుని,అభివృద్ధి పనులకు ఆటంకం జరుగకుండా నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ భగవాన్ రెడ్డి తెలిపారు. ,వెంకటాపూర్(రామప్ప)మండల కేంద్రంలో అన్ని గ్రామాల సర్పంచ్ ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి, మంత్రివర్యులుసీతక్క గార్ల చిత్రపటాలకు అంగరంగ వైభవంగా పాలాభిషేకం చేసారు.

# కొత్తగూడెం బీఆర్ఎస్‌కు షాక్..

## - పార్టీకి కాంపెల్లి కనకేష్ పటేల్ రాజీనామా



**పాల్వంచ, మే 30, ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీలో కీలక నేత, పాల్వంచ లార్జ్ సైజ్డ్ కో ఆపరేటివ్ సొసైటీ (ఎల్ఎస్‌సీఎస్) ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేష్ పటేల్ పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి, పార్టీ పదవులకు రాజీనామా చేశారు. ఈ మేరకు శనివారం బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు రాజీనామా లేఖ పంపారు. 2014లో అప్పటి టీఆర్ఎస్ పార్టీలో చేరిన తాను గత 12 సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశానని లేఖలో పేర్కొన్నారు. తన సేవలను గుర్తించి 2020లో పాల్వంచ ఎల్ఎస్‌సీఎస్ ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించారని తెలిపారు. అయితే గత రెండున్నర సంవత్సరాలుగా కొత్తగూడెం నియోజకవర్గంలో తీవ్ర నాయకత్వ లోపం నెలకొన్నదని, పార్టీని ముందుకు నడిపించే సమర్థ నాయకత్వం లేకపోవడంతో పార్టీ పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందని విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై పోరాడాల్సిన పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకత్వ వైఫల్యాల కారణంగా పార్టీకి అంకితభావంతో పనిచేసిన నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని పేర్కొన్న కనకేష్ పటేల్, ఈ పరిస్థితుల్లో పార్టీలో కొనసాగడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. దీంతో తన బీఆర్ఎస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వంతో పాటు అన్ని పార్టీ బాధ్యతలకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇంతకాలం తనకు సహకరించిన పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తన రాజీనామా ప్రతులను బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావుకు కూడా పంపినట్లు సమాచారం.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యం: కొత్వాల శ్రీనివాసరావు





**పాల్వంచ, మే 30, ప్రభాతవార్త:**

భారత దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర మార్కెట్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పాల్వంచ పట్టణంలోని 38వ డివిజన్ టీచర్స్ కాలనీ, 39వ డివిజన్ సబ్‌స్టేషన్ ఏరియా, 41వ డివిజన్ బాపూజీనగర్, 44వ డివిజన్ శ్రీనగర్ కాలనీలలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ సమైక్యత, సమగ్రత కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి, కార్పొరేటర్లు పైడిపల్లి జయలక్ష్మి, సీరపు సుగుణ, నూకల సరిత, మాలంపాటి భవిత, దున్నపోతుల మణి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్, సొసైటీ డైరెక్టర్ కనగాల నారాయణ, కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, యర్రంశెట్టి ముత్తయ్య, నూకల రంగారావు, నరహరి, కోండం వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ కోచింగ్ శిబిరాలను పరిశీలించిన కార్పొరేటర్ కాల్వ భాస్కర్ రావు

**పాల్వంచ, మే 30, ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో పాల్వంచ శ్రీనివాస కాలనీలోని జిల్లా క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ శిబిరాలను 48వ డివిజన్ కార్పొరేటర్ కాల్వ భాస్కర్ రావు శనివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి ఎండలను సైతం లెక్కచేయకుండా చిన్నారులకు క్రీడా శిక్షణ అందిస్తూ వారి ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తున్న క్రీడా శిక్షకుల సేవలు అభినందనీయమని అన్నారు. శిక్షణ పొందుతున్న క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించి అత్యధిక పతకాలు సాధించడం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని మరింత పెంచాలని ఆకాంక్షించారు. అనంతరం అథ్లెటిక్స్ కోచ్ నాగేంద్ర, ఆర్చరీ కోచ్ కళ్యాణ్, టెన్నిస్ కోచ్ డేనియల్ రాంబాబు, అథ్లెటిక్స్ కోచ్ ఎర్రయ్య పవన్‌లను కార్పొరేటర్ అభినందించారు. స్థానిక ఈవెంట్ మేనేజర్ కె. రమేష్ మాట్లాడుతూ, క్రీడాకారుల అభివృద్ధికి తన వంతు సహకారం, ప్రోత్సాహం ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె. మహీధర్‌తో పాటు పలువురు క్రీడా ప్రముఖులు, శిక్షకులు పాల్గొన్నారు.

# అశోక్ నగర్ కాలనీలో విద్యుత్ సమస్యల పరిష్కారం



**లక్ష్మీదేవిపల్లి, మే 30 ప్రభాతవార్త:** లక్ష్మీదేవి పల్లి మండలం అశోక్ నగర్ గ్రామపంచాయతీలలో వేసవికాలంలో పెరిగిన వేడికి అనుగుణంగా విద్యుత్ నియంత్రికలు ఓవర్ లోడ్ అయ్యి రాత్రింబవళ్ల ట్రాన్స్ఫార్మర్ల యొక్క ఫ్యూజులు పోతూ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని గ్రామ సర్పంచ్, ప్రజల నుండి ఫిర్యాదులు రావడం జరిగినది. డిఈ రంగస్వామి, ఏడిఈ రఘురామయ్య మరియు ఏఈ శ్రీకాంత్ ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి, ఫిర్యాదుల అందిన నాలుగు రోజులలోనే నూతనంగా రెండు అదనపు 100 కెవిఎ విద్యుత్ నియంత్రికలను 8.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయడం జరిగినది. కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ నియంత్రికల వలన ఓవర్ లోడ్ సమస్య మరియు విద్యుత్ అంతరాయాల సమస్యలు పూర్తిగా తొలగిపోయాయి. సమస్యను చెప్పిన వెంటనే పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో అశోక్ నగర్ గ్రామ సర్పంచ్ మురళి, లైన్ ఇన్స్పెక్టర్ గణేష్, లైన్మెన్ రాధాకృష్ణ, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

# రామవరం డిస్పెన్సరీ మూసివేత కుట్రను యాజమాన్యం విరమించుకోవాలి

## - వైద్యుల నియామకం చేపట్టకుండా ఆస్పత్రిని మూసివేయడం దుర్మార్గం

**కొత్తగూడెం టౌన్, మే 30 ప్రభాతవార్త:**



రామవరం సింగరేణి డిస్పెన్సరీ మూసివేత కుట్రను యాజమాన్యం తక్షణమే విరమించుకోవాలని, ఆస్పత్రిని పునరుద్ధరించాలని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రచార కార్యదర్శి వంగా వెంకట్ డిమాండ్ చేశారు. శనివారం అయన మీడియాతో మాట్లాడుతూ రామవరం ప్రాంతంలో నివసిస్తున్న వందలాది మంది సింగరేణి కార్మికులు, మాజీ కార్మికులు, వారి కుటుంబాలతో పాటు కాంట్రాక్టు కార్మికులకు ఈ వైద్యశాల ఎంతో కాలంగా వైద్య సేవలు అందిస్తోందని, ఈ ఆస్పత్రిలో కొత్త వైద్యుల నియామకం చేపట్టకుండా, కేవలం ఇద్దరు స్టాఫ్‌తో మందులు ఇచ్చేలా యాజమాన్యం కుట్రపూరితంగా మార్చిందని మండిపడ్డారు. ఇక్కడ పనిచేసే ఉద్యోగి పదవీ విరమణ పొందడంతో, కొత్తవారిని నియమించకుండా ఆస్పత్రిని ఏకంగా సీల్ చేయడం సరైంది కాదన్నారు. ఈ ఆస్పత్రిని మూసివేయడం వల్ల స్థానిక కార్మిక కుటుంబాలు చిన్నపాటి వైద్య సేవలకు సైతం సుదూర ప్రాంతంలోని ప్రధాన వైద్యశాలకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది వారికి ఆర్థికంగా, శారీరకంగా తీవ్ర భారంగా మారుతుందని పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం మొండివైఖరి వీడి తక్షణమే ఇక్కడ వైద్యులను, సిబ్బందిని నియమించి ఆస్పత్రిని యధావిధిగా కొనసాగించాలని, లేనిపక్షంలో కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# ఘనంగా పదవి విరమణ సన్మానం

## - పాల్గొన్న ఏరియా జీఎం షాలేంరాజు



**రుద్రంపూర్, మే 30 ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో పదవి విరమణ పొందుతున్న ఎస్ఓటు జీఎం జివి కోటిరెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ బూర్ల భాస్కర్ రావులను ఏరియా జీఎం షాలేమ్ రాజు ఆద్వర్యంలో జిఎం కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. జి.వి. కోటిరెడ్డి 1983 న సింగరేణి సంస్థలో చేరి 42 సంవత్సరాల తన సుదీర్ఘ సేవా ప్రయాణంలో అనేక ప్రాంతాల్లో విశిష్ట బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్బంగా జీఎం మాట్లాడుతూ... సింగరేణిలో షార్ట్ ఫైరర్ గా తన ప్రస్తానాన్ని ప్రారంభించి అంచలంచెలుగా ఎదిగి నేడు ఎస్ఓటు జి ఎం స్థాయిలో పదవి విరమణ పొందడం ఎంతో గర్వకారణం అని కోటిరెడ్డి గారి లాంటి అధికారి ఉద్యోగులకు ఎంతో మేలు చేశారని సింగరేణి లో కొత్తగూడెం ఏరియా ఉత్పత్తి లో తన పాత్ర ఎంతో ఉంది అని కొనియాడారు. ఎంవీటీసీ మేనేజర్గా, ఏఎస్ఓ గా కోటిరెడ్డి అందించిన సేవలు మరవలేనివని తెలియజేశారు. వారితో పాటు, డిప్యూటీ సూపరింటెండెంట్‌గా విశిష్ట సేవలందిస్తున్న బూర్ల భాస్కర్ రావు కూడా పదవీ విరమణ పొందుతున్నారు. సింగరేణి సంస్థ ఫైనాన్స్ అక్కౌంట్స్ విభాగంలో తమ విధులని నిర్వర్తిస్తూ సంస్థకు 32 సంవత్సరాలు విశేష సేవలు అందించారు. ఈ సందర్భంగా జి.వి. కోటిరెడ్డి, బూర్ల భాస్కర్ రావు తమ తమ విభాగాల్లో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి సంస్థకు విశేష సేవలు అందించారని అభినందించారు. వారి సేవలు సంస్థలో చిరస్మరణీయంగా నిలుస్తాయని తెలిపారు. జి.వి. కోటిరెడ్డి మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో పనిచేయడం తనకు గౌరవకరమైన అనుభవమని, తన సేవా కాలంలో సహకరించిన ఉన్నతాధికారులు, సహచరులు, ఉద్యోగులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం షాలెం రాజు, ఏజీఎం ( ఫైనాన్స్) బీభత్సా, ఏ జీఎం (సివిల్) రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, మేనేజర్ ఫారెస్ట్రీ రమణా రెడ్డి, ఎస్ (ఈ ఎం) అజ్మీర శ్రీనివాస్, ఏఐటీయూసి సెంట్రల్ సెక్రెటరీ వంగా వెంకట్, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు, ఏఐటియుసి ఫిట్ సెక్రెటరీ సౌజన్య, ఐఎన్ టి యు సి ఫిట్ సెక్రెటరీ సాగర్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు మారియు కుటుంబ సభ్యులు పాల్గొని ఇద్దరు ఉద్యోగులను శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పదవీ విరమణ అనంతరం వారి జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.

# అవయవ రక్షణ శస్త్రచికిత్సల్లో టిఆర్ఆర్ హాస్పిటల్‌కు విశేష విజయాలు

- ఇలిజారోవ్ పద్ధతితో 13 సెం.మీ. ఎముక పునర్నిర్మాణం
- కాలు తొలగించే పరిస్థితి నుంచి రోగికి కొత్త జీవితం
- విలేకరుల సమావేశంలో డాక్టర్ తోట లక్ష్మ్



**ఖమ్మం వైద్య విభాగం,మే30(ప్రభాతవార్త):**
క్లిష్టమైన ఎముక గాయాలు, ఇన్ఫెక్షన్లు, ప్రమాదాల్లో అవయవ రక్షణ చికిత్సలో ఖమ్మంలోని టిఆర్ ఆర్ ఆర్థో యాక్సిడెంట్ కేర్ హాస్పిటల్ వైద్య బృందం విశేష ఫలితాలు సాధించినట్లు ప్రముఖ ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ తెలిపారు.శనివారం ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేవలం ఏడాదిన్నర కాలంలోనే అనేక అరుదైన, క్లిష్టమైన ఆర్థోపెడిక్ కేసులకు విజయవంతంగా చికిత్స అందించినట్లు వెల్లడించారు. వైద్యుల వివరాల ప్రకారం, తీవ్రమైన క్రష్ ఇంజరీలతో ఎముకలు,మృదు కణజాలం దెబ్బతిన్న పలువురు రోగులకు ఇలిజారోవ్ టెక్నిక్ ద్వారా అవయవ రక్షణ చికిత్స అందించారు. ఈ పద్ధతిలో ఎముక పెంపు (బోన్ లెంగ్త్నింగ్ ) ఎముక పునర్నిర్మాణం (బోన్ రికన్స్ట్రక్షన్ ) చేసి మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు.శ్రీలత అనే మహిళకు జరిగిన తీవ్రమైన క్రష్ ఇంజరీ తర్వాత ఇలిజారోవ్ పద్ధతితో 12.2 సెంటీమీటర్ల ఎముక పెంపు చేసి అవయవాన్ని కాపాడినట్లు పేర్కొన్నారు. అలాగే ఇన్ఫెక్టెడ్ నాన్‌యూనియన్ టిబియా సమస్యతో బాధపడుతున్న ఉదయ్‌కు 6 సెంటీమీటర్ల లింబ్ లెంగ్తెనింగ్, సురేష్‌కు 8 సెంటీమీటర్ల ఎముక పెంపు విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు.అత్యంత క్లిష్టమైన కేసుగా లారీ డ్రైవర్ సోమేశ్వరరావు చికిత్సను వైద్యులు వివరించారు. రెండు కాళ్లలో తీవ్రమైన క్రష్ ఇంజరీలు, విస్తృతమైన సాఫ్ట్ టిష్యూ నష్టం కారణంగా కాలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడినప్పటికీ, ఇలిజారోవ్ పద్ధతి, స్కిన్ గ్రాఫ్టింగ్ మరియు దీర్ఘకాలిక పునరావాస చికిత్సల ద్వారా 13 సెంటీమీటర్ల ఎముక పునర్నిర్మాణం చేసి అవయవాలను కాపాడగలిగినట్లు తెలిపారు. సుమారు 13 నెలల చికిత్స అనంతరం రోగి తిరిగి నడిచే స్థితికి చేరుకున్నట్లు చెప్పారు.అదే విధంగా, తీవ్రమైన వాల్గస్ డిఫార్మిటీ, ఆస్టియోఆర్థ్రైటిస్‌తో బాధపడుతున్న ప్రమీలకు టోటల్ నీ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స నిర్వహించి సాధారణ జీవితం అందించినట్లు వివరించారు. రోడ్డు ప్రమాదాలు, దాడుల కారణంగా బహుళ ఫ్రాక్చర్లు, తలకు గాయాలతో చేరిన పలువురు రోగులకు దశలవారీ శస్త్రచికిత్సలు నిర్వహించి పూర్తిగా కోలుకునేలా చేసినట్లు తెలిపారు.ఈ విజయాలు వైద్యులు, అనస్థీషియా నిపుణులు, నర్సింగ్ సిబ్బంది, ఫిజియోథెరపిస్టులు మరియు ఇతర సిబ్బంది సమిష్టి కృషి ఫలితమని డాక్టర్ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అత్యాధునిక వైద్య సాంకేతికతతో ప్రజలకు నాణ్యమైన, అందుబాటు వైద్య సేవలు అందించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు.




## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి ంచారు. ఉద్యోగ విరమణ పొందిన వారు బి. నాగేశ్వర్ రావు, ఉప్పయ్య, గురునాధం, ముదిగొంశి. ప్రకాష్ రావు, బీది మదిర టౌన్ పి.లక్ష్మణ్ రావు (ఎస్బి కమ్యూనికేషన్) కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐలు కామరాజు, అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## గోడౌన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**ఖమ్మం అర్బన్,మే30(ప్రభాతవార్త):**
ఖమ్మం నియోజకవర్గం రఘునాధపాలెం మండలం లో గిడ్డంగుల సంస్థ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గోడౌన్ లో నిల్వ చేస్తున్న బియ్యాన్ని పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా నిల్వలకు సంబంధించిన రికార్డులు, భద్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గోడౌన్ లో ఉన్న స్టాకు రిజిస్టర్ ను మరియు స్టాఫ్ రిజిస్టర్ ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.





# ఆపదలో ఉన్నవారికి ఆశాకిరణం "టిఆర్ఆర్"

- టిఆర్ఆర్ ఆర్థో ఆక్సిడెంట్ కేర్ ఆసుపత్రి అధినేత, ప్రముఖ వైద్యులు డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్
- కాలు తొలగించే స్థితి నుంచి నడిపించే స్థాయికి!
- ఇలిజారోవ్ అద్భుతం 13 సెం.మీ. ఎముక పునర్నిర్మాణంతో లారీ డ్రైవర్‌కు పునర్జన
- ఖమ్మం ఆర్థో వైద్యంలో సరికొత్త మైలురాయి!



**ఖమ్మం వైద్య విభాగం, మే 30 ( ప్రభాతవార్త ) :**
అది ఒక నిస్సహాయ స్థితి.. ప్రమాదం రూపంలో వచ్చిన మహమ్మారి ఆ కుటుంబాల ఆశలను ఛిన్నాభిన్నం చేసింది. "ఇక కాలు తీసేయక తప్పదు" అన్న చేదు నిజాన్ని విన్న ఆ బాధితుల కళ్లల్లో అంధకారం అలుముకుంది. కానీ, వారి నమ్మకానికి అండగా నిలిచింది ఖమ్మంలోని 'టీఆర్ఆర్ ఆర్థో యాక్సిడెంట్ కేర్ హాస్పిటల్'.అత్యాధునిక వైద్య సాంకేతికతకు మానవీయ కోణాన్ని జోడించి, వైకల్యపు చీకట్లను చీల్చుతూ పలువురి జీవితాల్లో నూతన కాంతులు నింపుతున్న ప్రముఖ ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ఖమ్మం నగరంలోని టిఆర్ఆర్ ఆర్థో ఆక్సిడెంట్ కేర్ ఆసుపత్రిలో.. ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేవలం ఏడాదిన్నర క్రితం ప్రజాసేవే పరమావధిగా ప్రారంభమైన టీఆర్ఆర్ హాస్పిటల్, అతి స్వల్ప కాలంలోనే ఎన్నో క్లిష్టమైన, సవాలుతో కూడిన కేసులను విజయవంతంగా పూర్తి చేసి ఉమ్మడి జిల్లాలోనే వైద్య రంగానికి తలమానికంగా నిలుస్తుందన్నారు. అత్యాధునిక వైద్య సాంకేతికతను మానవీయ విలువలతో మేళవించిన ఈ ఆసుపత్రి, ఏడాదిన్నర కాలంలోనే మూడు వేలకుపైగా శస్త్రచికిత్సలు నిర్వహించి అనేక మంది జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. కేవలం చికిత్స చేయడమే కాదు, నిస్సహాయ స్థితిలో ఉన్న రోగులకు ధైర్యం చెప్పి, వారి కుటుంబాల్లో మళ్లీ చిరునవ్వులు పూయించడమే ఈ ఆసుపత్రి ప్రత్యేకతగా నిలిచిందన్నారు.

### - వైద్యుడే దేవుడై.. ప్రాణం పోసిన అద్భుత చికిత్సలు!

ఈ ఆసుపత్రి సాధించిన విజయాలు కేవలం వైద్య రికార్డులు మాత్రమే కాదు.. కుప్పకూలిన ఎన్నో కుటుంబాల కన్నీటి గాథలను తుడిచేసిన విజయకేతనాలు. లారీ డ్రైవర్ సోమేశ్వరరావు రెండు కాళ్లు తీవ్రమైన క్రష్ ఇంజరీతో, కాలు తొలగించాల్సిన అత్యంత క్లిష్ట స్థితిలో ఇక్కడికి వచ్చారు. అలాంటి స్థితిలో ఇలిజారోవ్ పద్ధతి, స్కిన్ గ్రాఫ్టింగ్ ద్వారా 13 నెలల పాటు నిరంతరం పర్యవేక్షిస్తూ, ఏకంగా 13 సెంటీమీటర్ల ఎముకను పెంచి, అతడిని తిరిగి నడిపించి కుటుంబానికి ఆసరాగా నిలిపారు.తీవ్రమైన ప్రమాదానికి గురైన శ్రీలత అనే మహిళకు ఇలిజారోవ్ విధానంలో 12.2 సెం.మీ. ఎముకను విజయవంతంగా పెంచి అవయవాన్ని కాపాడారు. ఇలా ఇన్ఫెక్షన్ సమస్యలతో బాధపడుతున్న ఉదయ్‌కు 6 సెం.మీ., 130 కిలోల భారీ బరువుతో పాటు ఎన్నో ఫ్రాక్చర్లతో బాధపడుతున్న సురేష్‌కు 8 సెం.మీ. మేర ఎముక పెంపు (లింబ్ లెంగ్తెనింగ్) చేసి అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. దారుణమైన దాడికి గురై 8 ఫ్రాక్చర్లు, దవడ ఎముక విరిగి, ప్రాణాపాయ స్థితిలో వచ్చిన కురువ అనే వ్యక్తికి, అలాగే 11 ఫ్రాక్చర్లతో చేరిన ఉపాధ్యాయురాలు రాధకు దశలవారీ శస్త్రచికిత్సలు చేసి పునర్జన్మ ప్రసాదించారు. ఎన్నో ఏళ్లుగా నడవలేక నరకం చూస్తున్న ప్రమీల అనే మహిళకు ఖిరెండు కాళ్లకు నీ రీప్లేస్‌మెంట్ఖి చేసి తిరిగి నడిపించారు. ఈ విజయాలన్నీ కేవలం ఒక్కరి శ్రమ వల్ల సాధ్యమైనవి కావు. రోగి ప్రాణం కాపాడటమే లక్ష్యంగా అహర్నిశలు శ్రమించిన మా ఆసుపత్రి వైద్యులు, అనస్థీషియా బృందం, నర్సింగ్ సిబ్బంది, ఫిజియోథెరపిస్టులు, టెక్నీషియన్లు, హౌస్‌కీపింగ్, సెక్యూరిటీ సిబ్బంది వరకు ప్రతి ఒక్కరి అంకితభావం, సమిష్టి కృషి వల్లే ఈ అద్భుతాలు సాధ్యమయ్యాయి. తమపై నమ్మకంతో ప్రాణాలను చేతుల్లో పెట్టిన రోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆస్పత్రి ప్రారంభం నుండే అందులు, వికలాంగులు, 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఉచిత వైద్యాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే మానవీయ విలువలతో, అత్యాధునిక వైద్య సాంకేతికతను సామాన్యుడికి సైతం అందుబాటు ధరల్లో అందిస్తూ.. లాభాపేక్ష లేకుండా సర్వీస్ మోటోగా మరిన్ని సేవలందించడమే టీఆర్ఆర్ హాస్పిటల్ లక్ష్యమని ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

## మణుగూరు ఏరియాలో 118 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

**- ఏరియా జీఎం దుర్గం రామచందర్ వెల్లడి**



**మణుగూరు, ప్రభాతవార్త, మే 30:**
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా బొగ్గు ఉత్పత్తిలో దూసుకుపోతుందని, ప్రస్తుత మే నెలలో నిర్దేశించుకున్న లక్ష్యం కంటే మిన్నగా 118 శాతం ఉత్పత్తిని సాధించినట్లు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలిపారు.ఆయన శనివారం స్థానిక జిఎం కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమావేశంలో ఏరియా సాధించిన ప్రగతి వివరాలను వెల్లడించారు. మే నెలలో మణుగూరు ఏరియాకు 9 లక్షల 55 వేల 500 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం కాగా.. రికార్డు స్థాయిలో 11 లక్షల 28 వేల 901 టన్నులబొగ్గును ఉత్పత్తి చేశామని, ఇది 118 శాతం నమోదు అని తెలిపారు.అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (01 ఏప్రిల్, 2026 నుండి 30 మే, 2026 వరకు) ప్రోగ్రెస్సివ్ బొగ్గు ఉత్పత్తి లక్ష్యం19 లక్షల 14 వేల టన్నులు కాగా 21 లక్షల 17 వేల 304 టన్నులు (111 శాతం) సాధించినట్లు తెలిపారు. బొగ్గు రవాణా మే నెలలో మణుగూరు ఏరియా నుండి 11 లక్షల 49 వేల 083 టన్నుల బొగ్గును రవాణా చేశారు. కాగా ఏప్రిల్ 1 నుండి మే 30 వరకు ప్రోగ్రెస్సివ్ గా 21 లక్షల 52 వేల 486 టన్నుల రవాణా జరిగిందన్నారు.ఓవర్ బర్డెన్ (ఓబీ ) తొలగింపు మే నెలలో డిపార్ట్ మెంటల్ గా 12 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 10 లక్షల 18 వేల క్యూబిక్ మీటర్ల (85శాతం ) ఓవర్ బర్డెన్ తొలగించామని అన్నారు. అలాగే ఏప్రిల్ 1 నుండి మే 30 వరకు 24 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 20 లక్షల 86 వేల క్యూబిక్ మీటర్ల (87శాతం )ఓవర్ బర్డెన్ తీయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి, ఏరియా ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్, ఏరియా రక్షణ అధికారి డి.వి. రామారావు, ఏజిఎం (ఐఈ) సిహెచ్. రాంబాబు, ఏజిఎం (పర్సనల్) ఎస్. రమేష్, పిఓ (ఎమ్ఎస్ఓసి) ఈ. శ్రీనివాస్, డిజిఎం (ఓసి స్టోర్స్) రామకృష్ణ, డిజిఎం (సివిల్) జి. శివ ప్రసాద్, డాక్టర్ శేషగిరి, ఫైనాన్స్ మేనేజర్ పి. రమేష్, పర్యావరణ అధికారి జి. శ్రీనివాస్ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి కె. శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మా గ్రామంలో సమస్యలు పరిష్కరించాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు సుందరయ్య నగర్ గ్రామస్తులు వినతి**



**మణుగూరు, ప్రభాతవార్త, మే 30:**
పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు మున్సిపాలిటీలోని సుందరయ్య నగర్ గ్రామ వాసులు కలిసి సుందరయ్య నగర్ ప్రజలు గత 10 సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న వరదలు, డ్రైనేజీ ఓవర్ఫ్లో, ఆరోగ్య, ఆర్థిక సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు శనివారం తెలిపారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్ ప్రాంత ప్రజలం. ఎంతో బాధతో, చివరి ఆశగా మీ దృష్టికి మా కాలనీలో గత 10 సంవత్సరాలుగా కొనసాగుతున్న తీవ్రమైన సమస్యలను తీసుకొస్తున్నామని ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే మా కాలనీలో ప్రజల జీవితాలు నరకయాతనగా మారుతున్నాయని,చిన్నపాటి వర్షం వచ్చినా కూడా సుందరయ్య నగర్ మొత్తం నీటమునిగిపోతుందని, రోడ్లు పూర్తిగా మురుగు నీటితో నిండిపోతాయని, డ్రైనేజీ నీరు రోడ్లపైకి పొంగిపొర్లి చివరకు ఇళ్లలోకి కూడా చేరుతుందని చాలామంది కుటుంబాలు ప్రతి వర్షంలో తమ ఇంటి సామాన్లు, పడకలు, పిల్లల పుస్తకాలు, విద్యుత్ పరికరాలు, ఇతర అవసరమైన వస్తువులను కోల్పోతునట్లు ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు.

## ఏఐటీయూసీ కృషి వల్లే సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ల నియామకం

**- మణుగూరు ఏరియా బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్**




**మణుగూరు, ప్రభాతవార్త, మే 30:**
మణుగూరు ఏరియాలో మ్యాన్‌పవర్ కొరతను అధిగమించి, కార్మికులపై పనిభారాన్ని తగ్గించేందుకు ఏఐటీయూసీ నిరంతరం చేసిన పోరాటం ఫలించిందని ఆ సంఘం బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్ తెలిపారు. ఆయన శనివారం పీవీ కాలనీ లో విలేకరులతో మాట్లాడారు. యాజమాన్యంతో జరిపిన పలు చర్చలు, స్ట్రక్చర్ సమావేశాల ఫలితంగానే 108 మంది అండర్ గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్లను, సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లుగా మారుస్తూ యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసిందన్నారు. ఏరియాలో పనిచేస్తున్న ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ టెక్నీషియన్లకు సైతం సర్ఫేస్ ఓపెన్ కాస్ట్ డిపార్ట్‌మెంట్లలో పోస్టింగ్‌లు ఇప్పించేందుకు ఏఐటీయూసీ నాయకత్వం కృషి చేసిందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో, నిజాయితీగా పనిచేసే ఏకైక సంఘం ఏఐటీయూసీ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం. రామనరసయ్య, ఆఫీస్ బేరర్ ఆవుల నాగరాజు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే పాయం

**- తక్షణ ఆర్థిక సహాయం అందజేసి, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు హామీ**



**పినపాక,ప్రభాతవార్త:** అగ్ని ప్రమాద బాధితులకు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అండగా నిలిచారు. శనివారం మండలంలో పర్యటించిన అయన ఇటీవల పాండరంగాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ఇప్పలగుంపు గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వయంగా కలిసి పరామర్శించారు.గ్రామానికి చెందిన గొగ్గెల అబ్బయ్య,కొమరం రాంబాబు కుటుంబాల నివాస గృహాలు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతై పూర్తిగా దగ్ధమవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను కలిసి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెబుతూ,ప్రభుత్వం నుంచి తాను అన్ని విధాలుగా సహకారం అందిస్తూ అండగా ఉంటానని భరోసా కల్పించారు.అగ్నిప్రమాదంలో ఇళ్లు, గృహోపకరణాలు, నిత్యావసర వస్తువులు పూర్తిగా కాలిపోవడంతో నిరాశ్రయులైన రెండు కుటుంబాలకు ఎమ్మెల్యే తన సొంత నిధుల నుండి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నూతన గృహాలు మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు.ప్రమాద ఘటనపై ఇప్పటికే సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. నష్టాన్ని అంచనా వేసి అపద్బంధు లేదా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందాల్సిన అన్ని రకాల ఆర్థిక సహాయాన్ని త్వరితగతిన బాధితులకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు ఇళ్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత.బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడంతో పాటు ప్రభుత్వం తరఫున,వ్యక్తిగతంగా అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు, అధ్యక్షులు, సర్పంచులు, ఉపసర్పంచులు, పాల్గొన్నారు.




## సర్ మ్యాపింగ్ భరోసా సర్ క్యాంప్ విజయవంతం

**మణుగూరు, ప్రభాతవార్త, మే 30:**



భరోసా వెల్ఫేర్ సొసైటీ, కూనవరం గ్రామపంచాయతీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 29 న స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సర్ మ్యాపింగ్ భరోసా సర్ క్యాంప్ విజయవంతంగా ముగిసిందని శనివారం సర్పంచ్ ఎనిక శ్వేత తెలిపారు.కూనవరం గ్రామంలో ఇలాంటి ఉపయోగకరమైన సామాజిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంపై గ్రామస్థులందరూ హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన సేవలను అందుబాటులోకి తెచ్చిన సర్పంచ్ కు గ్రామపంచాయతీ సిబ్బందికి, భరోసా వెల్ఫేర్ సొసైటీ బృందానికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన కూనవరం గ్రామ ప్రజలకు, అహర్నిశలు శ్రమించిన గ్రామపంచాయతీ సిబ్బందికి, భరోసా వెల్ఫేర్ సొసైటీ సభ్యులకు నిర్వాహకులు తమ హృదయపూర్వక ధన్యవాదాలు భరోసా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మొహమ్మద్ అమీనుద్దీన్ తెలిపారు.

## శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకున్నఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, మే 30:**



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కుటుంబ సమేతంగా శనివారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయానికి విచ్చేసిన శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకు ఆలయం ఈవో దామోదర్, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## 9వ రోజుకు చేరిన వీవోఏల రిలే నిరాహార దీక్షలు

**పినపాక,ప్రభాతవార్త,మే 30:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఐకెపి వీవోఏలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 9వ రోజుకు చేరుకున్నాయి.తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ వీవోఏలు నిరసన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా పినపాక ఇ బయ్యారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ లు,ఫీల్డ్ ఆఫీసర్ లు సమ్మె శిబిరాన్ని సందర్శించి వీవోఏలకు సంఘీభావం తెలిపారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సమ్మెలో పాల్గొంటున్న వీవోఏలకు శీతల పానీయాలు పంపిణీ చేసి మద్దతు ప్రకటించారు.తమ సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని వీవోఏలు స్పష్టం చేశారు.

## వర్షాకాలానికి ముందస్తు అప్రమత్తం

**- ఇల్లందు కౌన్సిల్ సమావేశంలో కీలక నిర్ణయాలు**

**- కాలువల పూడికతీత వేగవంతం.. బుగ్గవాగు వరద ముప్పుపై ప్రత్యేక దృష్టి**

ఇల్లందు, మే 30, ప్రభాతవార్త:



ఇల్లందు పురపాలక సంఘం సాధారణ కౌన్సిల్ సమావేశం శనివారం నిర్వహించబడింది. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలో వరదల వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ప్రధానంగా పట్టణంలోని ప్రధాన కాలువల్లో పేరుకుపోయిన పూడికను వెంటనే తొలగించి, నీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచాలని సభ్యులు సూచించారు. పూడికతీత పనులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే బుగ్గ వాగు పరిసర ప్రాంతాల్లో వరద ముప్పు ఉన్న ప్రాంతాలను గుర్తించి, ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. అవసరమైన చోట రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.పట్టణంలో శానిటేషన్ వ్యవస్థను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని సభ్యులు అభిప్రాయపడ్డారు. పారిశుద్ధ్య సిబ్బంది కొరత కారణంగా సమస్యలు తలెత్తుతున్నాయని, ఖాళీలను భర్తీ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఇంకుడు గుంతల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణ, కాలువల అభివృద్ధి తదితర అంశాలతో




కలిపి మొత్తం 9 అంశాలకు సంబంధించిన తీర్మానాలు సమావేశంలో ఆమోదం పొందాయి.

**- మున్సిపాలిటీలో విశిష్ట సేవలందించిన సిబ్బందికి సత్కారం**

సమావేశం అనంతరం, ఇల్లందు మున్సిపాలిటీలో సుదీర్ఘ కాలం సేవలందించి బదిలీపై వెళ్తున్న మున్సిపల్ మేనేజర్ అంకు షావలి, మున్సిపల్ ఫిట్టర్ ఉట్ల ఈశ్వరయ్య, జవాన్ మాట్ల శ్రీనులను మున్సిపల్ పాలకవర్గం, అధికారులు ఘనంగా సత్కరించారు. విపత్కర పరిస్థితుల్లో వారు అందించిన సేవలను కొనియాడుతూ, శాలువాలు కప్పి జ్ఞాపికలతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, కౌన్సిలర్లు కొర్లపాటి శివ కిరణ్, మెరుగు కార్తీక్, రంప రమ్య, దండు సారయ్య, పర్రె స్వర్ణలత, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, డి ఈ మురళి, ఏఈ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన టియుసిఐ

**- చనిపోయిన కార్మికుల కుటుంబంలో నుండి ఒకరికి ఉద్యోగం కల్పించాలి**

ఇల్లెందు అర్బన్, మే 30, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్,టి యు సి ఐ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కార్యాలయం ముందుమృతులకుటుంబాలతో ధర్నా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర కమిషనర్ శ్రీకాంత్ మృతుల కుటుంబాలు యూనియన్ జిల్లా కార్యదర్శి యాకూబ్ షావలీని, కౌన్సిల్ సమావేశం చాంబర్కి పిలిపించి చర్చలు జరిపారు. ఈ చర్చల ప్రధానంగా ఇటీవల చనిపోయిన కార్మికుల కుటుంబాల నుండి ఒకరికి ఉద్యోగం కల్పించడం జరుగుతుందని వెంటనే




వారి కుటుంబం నుండి ఉద్యోగం లోకి తీసుకోవాలని కోరగా, చైర్మన్, కమిషనర్, జోక్యం చేసుకొని ఒక నాలుగు రోజులు టైం ఇవ్వాలని ఈలోపు సమస్యని పరిష్కరించి వాళ్లకు ఉద్యోగం కల్పిస్తామని హామీఇవ్వడంతో ధర్నా విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కొమరయ్య దేవులపల్లి మోహన్ రావు అక్కపాక శ్రీధర్ జాడి శివకుమార్ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగిందని అన్నారు.

## వివోఏల సమస్యలు పరిష్కరించాలి

**- ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సితారామ**

ఇల్లందు అర్బన్, మే 30, ప్రభాతవార్త:

వి ఓ ఏ ల సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)రాష్ట్రఉపాధ్యక్షులు జె. సీతారామయ్య,జిల్లా అధ్యక్షులు కొక్కుసారంగపాణి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వి ఓ ఏ లసమస్యలు పరిష్కారం కై రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా ఇల్లందు ఐకెపి కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని శనివారం ఐ ఎఫ్ టి యు నాయకులు సందర్శించి సంఘీభావంతెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వివోఏ ల సమ్మెకు ఐఎఫ్టియు సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.13 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం చెవిటి వాడి ముందు శంఖం ఊదిన చందంగా, దున్నపోతుమీద వర్షం కురిసినట్లుగావ్యవహరిస్తుందని విమర్శించారు.ఓట్ల ముందు మహిళలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత మోసం చేసిందని విమర్శించారు.కనీస



వేతనం నెలకి 32000 ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని,20లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, అర్హులైన వారిని సిసి లుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను ఐక్యంగా కొనసాగించాలని, పోరాటాన్ని ఉధృతం చేయాలని, ఐఎఫ్టియు మీకు అండగా నిలబడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ కార్యదర్శి డి.మోహన్ రావు నాయకులు పల్లి సుధాకర్,వివోఏ లు పాల్గొన్నారు.

## ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

పెనుబల్లి,మే 30, ప్రభాతవార్త:

పెనుబల్లి మండల కేంద్రంలోని వీఎం బంజర్ లో సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం సిఐటియు జెండాను జిల్లా రైతు సంఘం నాయకులు చిట్టిమోదు కృష్ణయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించిన చరిత్ర సిఐటియుది అని అన్నారు. ఖమ్మంలో అసంఘటిత సంఘటిత రంగాల కార్మికులను ఐక్యం చేసి వారి హక్కుల కోసం మిలిటెంట్ పోరాటాలు నిర్వహించిన ఏకైక కార్మిక సంఘం సిఐటియు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గాయం తిరుపతిరావు, ఐఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బెజవాడ సాయి శేషు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యులు బాలాజీనాయక్, సిఐటియు నాయకులు మిద్దె స్వామి, వెంకటేశ్వరరావు, రవీంద్ర పాల్గొన్నారు.






ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## నిరు పేదల సొంతింటి కల సాకారం చేయాలి

**- లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకతతో నిర్వహించాలి**

**- అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, మే 30:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.ఆయన శనివారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల తహసీల్దార్లు , ఎంపీడీవోలు, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా మొదటి విడత ఇళ్ల నిర్మాణాల ప్రగతి, లబ్ధిదారుల వివరాలు, నిధుల విడుదల ప్రక్రియ తదితర అంశాలపై అధికారులతో సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర కేబినెట్ నిర్ణయం మేరకు జూన్ 1వ తేదీ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ ప్రారంభం కానుందని, పినపాక నియోజకవర్గానికి అదనంగా మరో 2,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేనినిరుపేదలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించడంతో పాటు, స్థలం లేని వారికి స్థలంతో పాటు గృహ నిర్మాణ నిధులు కూడా ప్రభుత్వం అందజేస్తుందని ఆయన తెలిపారు.ప్రభుత్వం నిబంధనలను సరళతరం చేయడంతో నిర్మాణాలు వేగంగా పూర్తవుతున్నాయని, ఇప్పటికే అనేక మంది లబ్ధిదారులు తమ సొంత గృహాల్లో గృహప్రవేశాలు చేసుకుంటుండటం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని అన్నారు. అధికారులకు పలు కీలక సూచనలు చేస్తూ, రెండో విడత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.గిరిజనులు, నిరుపేదలు, అర్హులైన ప్రతి కుటుంబం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి పొందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో హౌసింగ్ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారంలో రైతు కూలి సంఘం మద్దతు

### ఏఐకేఎంఎస్ నూతన మండలి కమిటీ

### అధ్యక్షులుగా కోయిల శ్రీనుప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరెడ్డి

కారేపల్లి మే 30 (ప్రభాతవార్త)

రైతాంగం ఎడల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరక్ష్య విధానాలకు వ్యతిరేకంగా రైతు కూలీ సంఘం ఐక్యంగా పోరాడుతుందనిఅఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు.అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ సింగరేణి మండల ఆరవ మహాసభ శనివారం జమాలపల్లి అమరులు కామ్రేడ్ పెద్ద బోయిన వెంకటేశ్వర్లు ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి నగర్ లో కామ్రేడ్ కోయల శ్రీనివాస్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన మహాసభ నిర్వహించారు. ముందుగా సంఘంసీనియర్ నాయకులు కామ్రేడ్ అలంపెద్ద చంద్రన్న జెండా ఆవిష్కరణ చేశారు. నూతన కార్యవర్గాన్ని 11 మంది సభ్యులతో కార్యవర్గం



ఏర్పాటుచేసి అధ్యక్షులుగా కోయిల శ్రీనివాస్ కార్యదర్శిగా కంచర్ల శ్రీనివాస్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అఖిలభారత రైతు కూలీ సంఘం ఏ ఐ కె ఎమ్ ఎస్ జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ రైతు కూలీ సంఘ ఆధ్వర్యంలో గత 40 సంవత్సరాల నుండి దున్నేవానికి భూమి కావాలని అనేక త్యాగాలతో సాధించుకున్న పోడు భూములకు పట్టాలు పొందామన్నారు. రైతాంగం పండించిన పంటలకు ఎం ఎస్ పి గిట్టుబాటు ధర చట్టం కావాలని భూస్వామ్య పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడినట్లు తెలిపారు .అనేక త్యాగాలతో సాధించుకున్న అటవీ హక్కుల చట్టం 170 యాక్ట్ పీసా ఫిఫ్త్ సిక్స్త్ షెడ్యూల్ అమలు చేయకుండా నూతన అటవీ సంరక్షణ పేరుతో చట్టాలను తుంగలో త్రొక్కి దేశంలో ఉన్న భూములను అడవులను అందులో ఉన్న ఖనిజ సంపదను ప్రభుత్వం రంగ పరిశ్రమలను బహుళ జాతి కంపెనీలకు ప్రైవేటు వ్యక్తులకు ఆదాని అంబానీలకు నేటి ప్రభుత్వాలుతాకట్టు పెట్టినట్టు ఆరోపించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు రైతులు కూలీలు ఐక్యమై రైతాంగ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు మహాసభను ఉద్దేశించి ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి వై జానకి సౌహార్ద సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల నాయకులు మద్దెల రామ్మూర్తి రాంజీ కావేటి నాగేశ్వరరావు గడ్డం ఎంకన్న ఆలయం గురవయ్య కోమల్ చంద్రయ్య బాటయ్య రాంబాబు సుగుణ జోగయ్య సత్యనారాయణ జోగయ్య లక్ష్మీ నారాయణ రామనాథం తదితరులు పాల్గొన్నారు

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి.....

### మహిళల ఆర్థికాభివృద్ధికి సహకారం అందిస్తాం... ..

### మున్సిపల్ చైర్మెన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉమెన్స్ వీక్ కార్యక్రమం శనివారం జమ్మికుంట పట్టణ సమాఖ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్),కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మెప్మా ఇంచార్జి టి.ఎం.సి. మల్లీశ్వరిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని, ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సమాఖ్యలు, ఉత్తమ సంఘాలకు పురస్కారం అందించారు. కొత్త సంఘం ఫార్మేషన్, లోన్ మేళా కార్యక్రమం నిర్వహించగా, 16 సంఘాలకు సంబంధించిన 1కోటి 95లక్షల జంబో చెక్ అందించారు. రానున్న రోజుల్లో మహిళా సంఘాల సభ్యులు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్న మేము అందుకు అన్ని విధాల సహకరిస్తామని వారు అన్నారు. అనంతరం సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి ఆర్ ఎం మదర్, మేనేజర్ రాజేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు కొలుగూరి సురేష్, మంచు రమాదేవి, చందా రాజు, ఫిరోజ్, పాతకాల మోనిక, శ్రీపతి స్వర్ణలత, మంద రాధ, ఎగిత సుజాత, దిడ్డి కోమల, సి.ఎల్.ఆర్పిలు జ్యోతి, మంజుల, పట్టణ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కవిత, గీత, స్వర్ణరేఖ, టి.ఎల్. ఎఫ్.ఆర్పి, పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన మన్విత

దమ్మపేట రూరల్ మే 30 ప్రభాతవార్త :



మండల పరిధిలోని నాగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి ఫలితాలలో మండలంలో మొదటి స్థానం సాధించిన మేక మన్విత బాసరలోని ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించింది. ఈ సందర్భంగా ఎంఈఓ జగపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ, పాఠశాల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు మన్వితను అభినందించారు.

## పరామర్శ

దమ్మపేట రూరల్ మే 30 ప్రభాతవార్త :



దమ్మపేట మండలానికి చెందిన షేక్ లాలు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి అభిమాని.ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మం ఎలమంచి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. శనివారం సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ దంపతులు లాలు ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్తున్న సర్పంచ్ పగడాల

దమ్మపేట, మే 30, (ప్రభాతవార్త):

ప్రభుత్వ సంక్షేమ పథకాలను దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. శనివారం 11వ వార్డు మార్కెట్ యార్డు ప్రాంతంలో వార్డు సభ్యురాలు బద్దె వెంకట లీల,



కార్యదర్శి బండి అనంత కుమార్తో కలిసి సర్పంచ్ పర్యటించి ప్రజలకు ఇంకుడు గుంతలు నిర్మాణం, ఉపాధి హామీ కార్డు లబ్ధిదారులకు మరుగు దొడ్ల మంజూరు, నిర్మాణం పూర్తి కాని ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన, పెన్షన్ రాని వారితో అప్లికేషన్ పెట్టిస్తూ, పెన్షన్ వచ్చే వారికి లైవ్ ఫోటోలను వాళ్ళ ఇంటి వద్దే తీసుకొంటూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మట్టి పోయిస్తున్న పనులను, తొలి దశ జనగణన సర్వేలో పాల్గొని పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చాట్ల శ్రీనివాసరావు, దాసరోజు సరిత రామారావు గ్రామస్తులు చిన్నసెట్టి గోపి, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, బద్దె రాంబాబు, షేక్ గోరె, రొయ్యల కుమార్, పిట్టల శ్రీనివాసరావు, దాసరోజు రామబ్రహ్మం, నాయుడు బాబూరావు, పగడాల గోపి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన సందర్భంగా పేదలకు అన్నదానం...

జమ్మికుంట టౌన్ (ప్రభాతవార్త):

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా జమ్మికుంట శివాలయ ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు చేసి పేద ప్రజలకు మహా అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొలుగు సదయ్య, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పొనగంటి రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిని రవీందర్,జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, జమ్మికుంట కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, పాల్గొన్నారు.




## మంత్రి తుమ్మలకు ధన్యవాదాలు తెలిపిన ఆలపాటి

దమ్మపేట రూరల్ మే 30 ప్రభాతవార్త :

పామాయిల్ సాగులో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిన సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆయిల్ పామ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ రైతుల తరపున



ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పామాయిల్ రైతుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఆలపాటి తెలిపారు. ఢిల్లీలో నిర్వహించిన జాతీయ వ్యవసాయ సదస్సులో కేంద్ర ప్రభుత్వమే ఈ విషయాన్ని స్పష్టంగా తెలిపిందని అన్నారు. 2021 నుండి 2026 వరకు దేశంలో పామాయిల్ సాగు విస్తీర్ణాన్ని కేంద్ర ప్రభుత్వం అధ్యయనం చేసిందన్నారు. అధ్యయనం చేసిన దాంట్లో తెలంగాణ రాష్ట్రంలోనే 40 శాతం పామాయిల్ విస్తీర్ణం సాగు అయిందని కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం తెలిపిందన్నారు. పామాయిల్ సాగు విస్తీర్ణం లో నెంబర్ వన్ గా చేయాలని సంకల్పంతో ఉన్న తెలంగాణ ప్రభుత్వానికి అందుకు తగిన విధంగా చర్యలు చేపడుతున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మంత్రిని కలిసిన వారిలో దొడ్డ ప్రసాద్ ఉన్నారు.

## అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కు సన్మానం

దమ్మపేట రూరల్ మే 30 ప్రభాతవార్త :

దమ్మపేట కోర్టులో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పనిచేస్తున్న కుంట శ్రీనివాస్ బదిలీపై జగిత్యాల కోర్టుకు వెళుతున్న సందర్భంగా దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గొంది మురళి మాట్లాడుతూ దమ్మపేటలో కోర్టు ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు పనిచేసిన కాలంలో ప్రాసిక్యూటర్ గా వారి బాధ్యతలు సక్రమంగా నిర్వహించారని అన్ని రకాలుగా ప్రజలకు న్యాయసహాయం అందించారని కొనియాడారు. శ్రీనివాస్ తో పాటు వారి తల్లిని కూడా సన్మానించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి లక్కినేని నరేంద్ర బాబు, ఉపాధ్యక్షుడు శ్యామ్ సుధాకర్, సీనియర్ న్యాయవాది తెలూరి ఆడమ్స్, దారా మాధవరావు, కాలం సంధ్యారాణి, తామ బాలరాజు, ఉదయ్ కుమార్, దర్గా హోలీ, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువుల విక్రయాలు జరగాలి

### నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్ రద్దుఏడిఏ కరుణశ్రీ

*కారేపల్లి మే 30 ప్రభాతవార్త*

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు ఎరువులు విక్రయించాలని



నిబంధనలు అతిక్రమిస్తే సంబంధిత డీలర్ల లైసెన్సు రద్దు చేస్తామని డివిజన్ వ్యవసాయ అధికారి తుమ్మలపల్లి కరుణశ్రీ అన్నారు. సింగరేణిమండలంలోని ఎరువులు, విత్తనాలు,పురుగుమందుల డీలర్లకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అప్పాయిగూడెం రైతు వేదికనందు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ డి ఏ మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేసే ప్రతి ఎరువు, విత్తనం, పురుగుమందుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని సూచించారు.నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను మాత్రమే విక్రయించి రైతులకు సహకరించాలని కోరారు.వ్యవసాయ శాఖ నిబంధనలు పాటిస్తూ పారదర్శకంగా వ్యాపారం నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. పేరుపల్లి గ్రామంలో నిర్వహించిన రైతు అవగాహన కార్యక్రమంలో పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో దున్నుకోవాలని, రైతులందరూ విధిగా రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (ఏవో) భట్టు అశోక్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో) మున్నీ, సింగరేణి మండల ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్లు, రైతులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దు

### పంట అవశేషాలు కాలిస్తే భూములకు నష్టం

### ఏడిఏ కరుణశ్రీ

*కారేపల్లి మే 30 ప్రభాత వార్త*

ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామాల్లో విత్తనాలు అమ్మేవారు వస్తే రైతులు కొనుగోలు చేసి మోసపోవద్దని ఏ డి ఏ కరుణ శ్రీ అన్నారు. మండల పరిధిలోని రావోజి తండా గ్రామపంచాయతీలో రైతులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏ డి ఏ మాట్లాడుతూ పంట అవశేషాలు కాలిస్తే మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోయి పంట దిగుబడులు గణనీయంగా తగ్గుతాయి అన్నారు. పంట అవశేషాలు చేలలోని నిర్వీర్యం చేయగలిగితే భూసారం పెరుగుతుందన్నారు. ఎవరైనా పంట అవశేషాలను కాల్చినట్టు తెలిస్తే జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం పోలీస్ స్టేషన్లో కేసులు నమోదవుతాయన్నారు. ఇటీవల కాలంలో కొందరు నకిలీ విత్తనాలను గ్రామాల్లో విక్రయిస్తున్నట్లు తెలుస్తుందని అలాంటి వాటిని రైతులు తీసుకోవద్దని అధికృత డీలర్ నుండి బ్రాండెడ్ కంపెనీలకు విత్తనాలను కొనుగోలు చేసి తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ ఏ ఈ ఓ మున్ని సర్పంచ్ భూక్య బాలు, వార్డ్ మెంబర్ రామ్మూర్తి, గ్రామ పెద్దలు నాగేశ్వరరావు, కన్నయ్య, వై పొట్టయ్య బుచ్చయ్య, గ్రామస్తులు చంద్రకళ, గురవమ్మ వీరమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కామేపల్లి లో 12వ రోజుకు చేరిన గ్రామ దీపికల నిరవధిక సమ్మె

### సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావాన్ని తెలిపిన బిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ పార్టీల నాయకులు

### ప్రభుత్వం సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తాం

### గ్రామ దీపికల యూనియన్ స్పష్టీకరణ

*కామేపల్లి, మే 31 ప్రభాతవార్త:*

గ్రామ దీపికల కామేపల్లి మండల యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయం ఎదుట సమస్యల పరిష్కారం కోరుతూ



వివోఏ లు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 12వ,రోజుకు చేరింది.శని వారం గ్రామ దీపికలు నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని బిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ పార్టీల నాయకులు సందర్శించి సమ్మెకు సంపూర్ణ మద్దతును ప్రకటించారు.బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య, సిపిఐ రాష్ట్ర నాయకురాలు ఏపూరి లతా దేవి,మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు,ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ,సిపిఎం సీనియర్ నాయకులు వింజం నాగభూషణం,సీఐటీయూ మండల కార్యదర్శి బాదావత్ శ్రీను,బిఆర్ఎస్ జిల్లా నాయకులు మూడు కృష్ణ ప్రసాద్ నాయక్ అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాకముందు అనేక హామీలు ఇచ్చారని అట్టి హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.వివోఏ లకు కనీస వేత నం 26వేల రూపాయలు ఇవ్వాలని, సీసీలుగా పదోన్నతులు కల్పించాలని కోరారు.సెల్ ఫోన్లు అందించాలని,ప్రభుత్వ ఉద్యో గాలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో వారు చేస్తున్న పోరాటానికి తాము రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కన్నమాల రాంబాబు,సిపిఐ మండల నాయకులు పుచ్చకాయల వెంకటకృష్ణ, వంకాయలపాటి ప్రసాద్,గ్రామ దీపికల సంఘం మండల అధ్యక్షురాలు వి. సుజాత,మండల ఉపాధ్యక్షులు మాలోత్ గోపి,ప్రతినిధులు వీరారెడ్డి,గడ్డం పద్మ,సబితా,నాగమ ణి,ధనమ్మ,నిర్మల,విజయలక్ష్మి మ్మ, రవి, రమేష్,భరత్,రామ్ జీ,డి.రమేష్,ధైద పద్మ, జయమ్మ,మంగీలాల్,బొందల నాగమణి,గోకర ముత్తమ్మ,మంగమ్మ,మంజుల తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి గ్రంథ పాలకురాలు లలిత కుమారి కి పదోన్నతి

*కామేపల్లి, మే 30 ప్రభాతవార్త:*

కామేపల్లి శాఖా గ్రంధాలయం లో పనిచేస్తున్న గ్రంథ పాలకురాలు సూరేపల్లి లలి త కుమారి కి శనివారం పదోన్నతి లభించింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రేడ్ ॥ గ్రంథ పాలకురాలిగా పదోన్నతి లభించింది.ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీ హైదరాబాద్ నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి.గ్రంథ పాలకురాలు లలిత కుమారికి పదోన్నతి లభించడం పట్ల గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, మండల వాసులు, పాఠకులు, చందాదారులు, అధికారులు, ఉద్యోగులు, రాజకీయ పక్షాల శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతమైన కామేపల్లి లో సుదీర్ఘకాలం బాధ్యతాయుతంగా సమర్థవంతంగా పనిచేసి విశిష్ట అందించి



గ్రంథ పాలకురాలు వృత్తికే ఆమె వన్నెతెచ్చారని తద్వారా జిల్లాతో పాటు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొంది ఉత్తమ అవార్డులు పొంది కామేపల్లి శాఖ గ్రంథా లయం కు మంచి పేరును తీసుకువచ్చి పదోన్నతి పొందటం అభినందనీయమ ని,ఆమె సేవలు ప్రశంసనీయమని ఈ సం దర్భంగా వారు పేర్కొన్నారు.




## గ్రామ దీపికల సమ్మెకు సిపిఎం మద్దతు

### గ్రామ దీపికల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

*వైరా టౌన్ మే 30 (ప్రభాతవార్త)*

గ్రామ దీపికల న్యాయమైన సమస్యలు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భీమా, సి సి లు గా పదోన్నతి పలు సమస్యలను పరిష్కరించాలని



సిపిఎం వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ దీపికల పలు సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ గ్రామ దీపికలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 9వ రోజుకు చేరుకున్నాయి.శనివారం గ్రామదీపికల దీక్షా శిబిరాన్ని సిపిఎం వైరా రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు తోట నాగేశ్వరరావు సందర్శించి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేము అధికారంలోకి వస్తే గ్రామ దీపికల, ఆశా వర్కర్ల కు కనీస వేతనం ఉద్యోగ భద్రత పలు సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చి మూడు సంవత్స రాలు కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు జరపలేదని ఆయన విమర్శించారు. గ్రామ దీపికల న్యాయమైన సమస్యలను ప్రభుత్వ వెంటనే పరిష్కారం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో వివో యూనియన్ అధ్యక్షురాలు పద్మావతి, ఉపాధ్యక్షురాలు భబిత,మంజుల, షహనాజ్ బే గం,మణి,స్రవంతి,భాగ్యలక్ష్మి మ్మ, మల్లేశ్వరి,స్వర్ణలత,అంజలి తదితరులు ఉన్నారు.

## పొగాకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### పొగాకు వ్యతిరేక దినోత్సవం లో డాక్టర్ హారిక పిలుపు

*కామేపల్లి, మే 30 ప్రభాతవార్త:*

పొగాకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ కే.హారిక పిలుపునిచ్చారు.ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్స వం సందర్భంగా మండల కేంద్రమైన కామేపల్లి లో శనివారం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహిం చారు.ఆరోగ్యానికి హానిని కలిగించే పొగాకు వ్యతిరేకంగా నినాదాలు, ప్రతిజ్ఞ, మానవహారం నిర్వహించారు.అనంతరం డాక్టర్ హారిక మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులను తీసుకోవడం వలన క్యాన్స ర్ సంబంధిత వ్యాధులు రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ కే.వెంకటేశ్వర్లు, పిహెచ్ఎన్ స్వర్ణమార్త, సూపర్వైజర్లు రాధాకృష్ణ,లక్ష్మి మ్మ, వైద్య సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.తొలుత పొగాకు తీసుకోవడం వలన కలిగే అనర్థాలను వివరించా రు.అవగాహన కల్పించి చైతన్య పరిచారు.



# చదువుతోపాటు వ్యాయామం అవసరం...

**- స్విమ్మింగ్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే...**



**సత్తుపల్లి మే 30 ప్రభాతవార్త:**
ఈత అనేది కేవలం ఆట మాత్రమే కాదని, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే ఉత్తమ సాధనమని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు.స్థానిక డాల్ఫిన్ స్విమ్మింగ్ పూల్‌లో నిర్వహించిన ఈత పోటీలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై విజేతలైన 50 మంది విద్యార్థులకుశనివారంబహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్విమ్మింగ్ అన్ని వయసుల వారికి ఉపయోగపడే వ్యాయామమన్నారు. సెల్‌ఫోన్ వ్యసనానికి దూరంగా ఉంటూ ఉదయం వేళల్లో ఈత నేర్చుకుంటున్న విద్యార్థులనుఅభినందించారు. పిల్లల ఆరోగ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ స్విమ్మింగ్ నేర్పిస్తున్న తల్లిదండ్రులను ప్రశంసించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రిహానా కమల్ పాషా , వైస్ చైర్‌పర్సన్ బొంతు సుమలత వేణు , వార్డు కౌన్సిలర్ పరస మానస లు మాట్లాడుతూ డాల్ఫిన్ స్విమ్మింగ్ పూల్‌లో వందలాది మంది విద్యార్థులు ఈత నేర్చుకోవడం అభినందనీయమన్నారు. ఈ ప్రాంత వాసులు ఈత నేర్చుకోటానికి దోహద పడుతున్న స్విమ్మింగ్ సత్తుపల్లిలో ఉండటం పట్టణానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలోలయన్స్ క్లబ్ ఫస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ దారా కృష్ణారావు , మాజీ ఆర్మీ సుబేదార్ ఎలమంచి కిరణ్ , స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులు పసుపులేటి నాగేశ్వరరావు, అవినాష్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే...

- నియోజకవర్గ సమస్యలను వివరించిన ఎమ్మెల్యే దంపతులు...



**సత్తుపల్లి మే 30 ప్రభాతవార్త:**
ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద విజయ్ కుమార్లు శనివారంమర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఖమ్మం కలెక్టర్ చాంబర్లో కలుసుకొని నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలు అమలుపై ఎమ్మెల్యే దంపతులు కలెక్టర్ దివాకర్ టిఎస్ తో క్షుణ్ణంగా చర్చించారు. అనంతరం నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించి లిఖితపూర్వకంగా కలెక్టర్కు వినతి పత్రాన్ని ఎమ్మెల్యే దంపతులు అందజేశారు. ఎమ్మెల్యే దంపతులు వివరించిన సమస్యలను కలెక్టర్ సానుకూలంగా స్పందించి నట్లు తెలిపారు.

# డిపో ముందు రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా...

**- డిఎంకు వినతి పత్రం ఇచ్చిన నాయకులు...**



**సత్తుపల్లి మే 30 ప్రభాతవార్త:**
ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని సత్తుపల్లి ఆర్టీసీ డిపో ముందు శనివారం ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఆర్టీసీ సంస్థలో 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వరకు సర్వీస్ చేసి రిటైర్డ్ అయ్యి నేడు 65 సంవత్సరాల నుండి 70 సంవత్సరాలు పైబడి వృద్ధాప్యంలో జీవిస్తున్న మాకు ప్రభుత్వం నుండి రావాల్సిన ఏరియాస్ సకాలంలో అందించి మమ్మల్ని ఆదుకోవాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దం శ్రీనివాసరావు, డిపో అధ్యక్ష కార్యదర్శులు, జీవి రావు, ఎస్ ప్రభాకర్ రావు, లు ప్రభుత్వాన్ని కోరారు. 2017, 20 21, సంవత్సరా లకుసంబంధించిన ఏరియర్స్ రావాల్సి ఉందని అట్టి ఏరియాస్ సకాలంలో చెల్లించాలని, మాకుపెన్షన్ లేనందున, ప్రభుత్వ పెద్దలతో సంప్రదించి ఆసరా పెన్షన్ వచ్చే విధంగా చేయాలని మహాలక్ష్మి పథకం వచ్చిన తరువాత ఆ బస్సులో వెళ్ళటానికి వృద్ధులు అయిన మాకు ఇబ్బందిగా ఉన్నందున మాకు సూపర్ లగ్జరీ బస్సులో ఉచితప్రయాణం సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్స్ తో కలిగిన వినతి పత్రాన్ని డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీ నారాయణకు రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సాదు సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వై నాగరాజు, సంఘ బాధ్యులు ఆది మహేశ్వరావు, విజయ్ కృష్ణ, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# పదవీ విరమణ చేసిన సింగరేణి ఉద్యోగులు...

- రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించిన ఏఐటీయూసీ నాయకులు...



**సత్తుపల్లి మే 30 ప్రభాతవార్త:** సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని జెవిఆర్ఓసి లో విధులు నిర్వహిస్తూ శనివారం పదవి విరమణ చేసిన యుసఫ్ ఖాన్, రామ్మూర్తి లను ఏఐటీయూసీ సత్తుపల్లి బ్రాంచ్, పిట్ కమిటీల ఆధ్వర్యంలో నాయకులుఘనంగాసన్మానించారు. సింగరేణిలో వారు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. భవిష్యత్తులో వారు ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని భగవంతుని కోరారు. ఈ సన్మాన కార్యక్రమానికి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ దార భీమయ్య, బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సూర్య ప్రకాష్, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి ఉపేంద్ర చారి, బాలసుబ్రమణ్యం ,భరోత్, శ్రీనివాస్ ,నరేందర్, భాషా, వినయ్, మహేష్ ,బన్ను, శమంత్ ,డానియల్, రవి కుమార్, కోటేష్ ,రామ్మూర్తి, అన్ని కమిటీల నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# డీజిల్ పెట్రోల్ ధరలను తగించాలని సిపిఐ ఎమ్ ఎల్ మాస్ లైన్ ధర్నా...




**సత్తుపల్లి మే 30 ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ,వంట గ్యాస్. నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఆ పార్టీ ఆధ్వర్యంలోశనివారంసత్తుపల్లి అంబేద్కర్ సెంటర్ నుంచి బోస్ బొమ్మ వరకు ప్రదర్శన నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్( ప్రజాపంథా) పార్టీ జిల్లా నాయకులు గంటా శ్రీనివాసరావు డివిజన్ నాయకులు అమర్లపూడి శరత్ మండల కార్యదర్శి తాటిరాజుమాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ,ధరలు విపరీతంగాపెంచిందని ,పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని, అంతర్జాతీయ మార్కెట్లో క్రూడల్ ఆయిల్ ధరలు తగ్గినా కూడా భారతదేశంలో ఆయిల్ ధరలు తగ్గించడం లేదని, పెట్రోల్ ,డీజిల్ వంట గ్యాస్ నిత్యవసర సరుకులు ధరలు పెరగటం వలన పేద, మధ్యతరగతి వర్గాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పెట్రోల్, డీజిల్ ,వంట గ్యాస్ ధరలను తగ్గించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధర లను తగించాలని, మోదీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా పోరాడాలని వారు పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు ఎస్ కె ఆదం, నాగ ప్రసాదు, నెక్కొండ అలివేలు, సున్నం కృష్ణ, సురేష్,వెంకటమ్మ, గంట నారాయణ,బుల్లెమ్మ, దుర్గ, చెల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణిలో నిబద్ధత కల ఉద్యోగిగాపని చేసిన కాగితం వెంకటేశ్వర్లు...

- పదవి విరమణ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ బాధ్యులు..



**సత్తుపల్లి మే 30 ప్రభాతవార్త:** సత్తుపల్లి సింగరేణి ఏరియాలోని జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ లో కన్వేయర్ ఆపరేటర్గా విధులు నిర్వహిస్తూ శనివారం పదవి విరమణ చేస్తున్న కాగితం వెంకటేశ్వర్లు సింగరేణి కాలరీ సంస్థలో 39 సంవత్సరాలు పాటు వివిధ హోదాల్లో విధులు నిర్వహించి సహ ఉద్యోగుల పట్ల ఆత్మీయతతో అందరి ఆదరాభిమానాలు చూరగొన్న వెంకటేశ్వర్లు కు సిపిఐ అనుబంధ ఏఐటీయూసీ సత్తుపల్లి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. సింగరేణి కాలరీస్ సంస్థలో నిబద్ధతో విధులు నిర్వహిస్తూ, కింది స్థాయి నుంచి పై స్థాయి ఉద్యోగులతో సన్నిహిత సంబంధాలతో మంచి ఉద్యోగిగా పేరు తెచ్చుకున్నాడని బ్రాంచ్ సెక్రటరీ ఎస్ సుధాకర్, ఉపాధ్యక్షుడు ధారా భీమయ్య, బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సూర్య ప్రకాష్ లు కొనియాడారు. సిపిఐ అనుబంధం ఎఐటి యుసి ఆధ్వర్యంలో నిర్వహించిన అనేక కార్మిక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని ఏఐటి యుసి అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ గా బాధ్యతలు నిర్వహిస్తూ కార్మికుల హక్కులు సాధన కోసం విశేష కృషి చేసిన కాగితం వెంకటేశ్వర్లు సేవలు మరువలేని అని ఈ సందర్భంగా వారు కొనియాడారు. యూనియన్ పట్ల నిబద్ధత సహ ఉద్యోగుల పట్ల ఆప్యాయతతో అందరికీ ఆదర్శంగా నిలిచిన వెంకటేశ్వర్లు ఉద్యోగానికి రిటైర్డ్ అయ్యారే తప్ప సేవ చేయడానికి కాదు అని సుధాకర్, భీమయ్య, సూర్య ప్రకాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బాధ్యులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మహిళకు ఆటలు పోటీలు...

**సత్తుపల్లి మే 30 ప్రభాతవార్త:** సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని



సింగరేణి మహిళా ఉద్యోగులకు,గృహిణిలకు,తెలంగాణ రాష్ట్ర అవతర దినోత్సవ సందర్భంగా జనరల్ మేనేజర్ సత్తుపల్లి ఏరియా చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆటలు పోటీలను శని,ఆదివారాలు నిర్వహిస్తున్నారు. శనివారం పివిఎన్ఆర్ సెంటనరీ కాలనీలోనూ, జే వి ఆర్ ఓసి లో మహిళలకు ఆటల పోటీలు ప్రారంభించారు. ఈ పోటీలో విజేతలకు పివిఎన్ఆర్ సెంటనరీ కాలనీలోనూ జరుగు 12వతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథులచే బహుమతి ప్రధానం చేయటానికి ఏర్పాట్లు చేశారు.

# వడదెబ్బ కార్మికుడిని పరామర్శించిన నాయకులు

**కల్లూరు, మే 30, ప్రభాతవార్త:** కల్లూరు లోని మున్సిపాలిటీ కార్మికుడు శనివారం ఊడల కృష్ణమూర్తి వడదెబ్బకు గురై పడిపోవటంతో అతనిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు విషయం తెలుసుకున్న చైర్మన్ మోహన్ నాయక్ కమిషనర్ రాజశేఖర్, మేనేజర్ నాగేశ్వరరావు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు వేము రాంబాబు లతోపాటు, మున్సిపాలిటీ కార్మికులు, కౌన్సిలర్లు లక్కినేని రఘు తదితరులు కార్మికుని పరామర్శించి వైద్యం అందుతున్న తీరును పరిశీలించి ధైర్యాన్ని ఇచ్చారు మున్సిపాలిటీ కార్మికులకు వేసవిలో రెండు పూటలా మజ్జిగను అందించాలని కమిషనర్ను ఏఐటీయూసీ జిల్లా నాయకులు కోరారు.

# కారుణ్య హృదయంతో సేవా దృక్పథం అలవర్చుకోవాలి

**మరియ తల్లి స్పూర్తితో మరియదళం సేవలు అందించాలి**

**ప్రభువు చూపిన మార్గం అందరికీ అనుసరణీయం.**

**ఉమ్మడి జిల్లా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్**

**నేత్రపర్వంగా పాలేరు మరియతల్లి తేరుప్రదక్షిణ**

**ముగిసిన అద్భుతాల మేరీ మాత మహోత్సవాలు**

*కూసుమంచి,మే30 ( ప్రభాతవార్త ) :*

దైవమాత మరియతల్లి స్పూర్తితో కారుణ్య హృదయంతో సేవా దృక్పథం అలవర్చుకోవాలని భక్తులకు ఉమ్మడి జిల్లా ఆర్ సి ఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ పిలుపునిచ్చారు. పాలేరు లో అద్భుతాల మేరీమాత పుణ్యక్షేత్రం మహోత్సవాల ముగింపు వేడుకలలో శనివారం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని దైవ సందేశాన్ని అందించారు. పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోనీ ఆధ్వర్యంలో తొలుత మరియతల్లి





తేరుప్రదక్షి ణ కన్నుల పండుగగా జరిగింది. కోలాట బృందం, డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాలతో మరియతల్లి స్వరూపంతో పాలేరులో నేత్రపర్వంగా మరియతల్లి తేరుప్రదక్షి ణ జరిగింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు ఈ మరియతల్లి తేరుప్రదక్షి ణలో పాల్గొని బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోనీ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన నిర్వహించిన అనంతరం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ దైవ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ మరియతల్లి అందించిన స్పూర్తితో భక్తులు సేవలందించాలని కోరారు. పాలేరు పుణ్యక్షేత్రం కేంద్రంగా మరియదళం ఉమ్మడి జిల్లాలో ప్రత్యేకంగా సేవలు అందించేందుకు ముందుకు రావడం హర్షనీయమన్నారు. ఏసుప్రభు చూపిన మార్గం అందరికీ అనుసరణీయం అని తెలియజేశారు. క్షమా, సమాధానం, పరోపకార లక్షణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని తెలియజేశారు. కారుణ్య హృదయంతో తోటివారిపట్ల ఆత్మీయతతో మెలగాలని కోరారు. పాలేరులో 76 అడుగుల మేరీమాత స్వరూపం ఆసియా ఖండంలోనే ప్రసిద్ధి చెందడం, ఈ పుణ్యక్షేత్రంలో విశ్వాసులకు మరియతల్లి ఎన్నెన్నో అద్భుత క్రియలతో ఆశీర్వాదాలను అందించారని పేర్కొన్నారు. పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోనీ మాట్లాడుతూ పాలేరు పుణ్యక్షేత్రం లో ఎన్నెన్నో అద్భుతాలు జరిగాయని ఈ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకుని భక్తితో ప్రార్ధనలు చేసినవారికి మరియతల్లి ఎన్నెన్నో ప్రయోజనాలను అందించారని తెలిపారు. ఇటీవల ఒక మహిళా భక్తురాలికి 21 సంవత్సరాల తర్వాత పండంటి బిడ్డను మరియతల్లి అందించడం అద్భుత ప్రక్రియ అని తెలిపారు. ఇటువంటి అద్భుతాలు ఈ పుణ్యక్షేత్రంలో ప్రతిభక్తునికి సంతృప్తినిచ్చాయని తెలియజేశారు. అనంతరం ఆధ్యాత్మిక , సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఫాదర్ నందిగామ మారియో, బ్రదర్ బాలరాజు, ఫాదర్ కొరివి థామస్ , ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన మత గురువులు, సిస్టర్స్ , బ్రదర్స్, విశ్వాసులు పాల్గొన్నారు.



# మండలానికి చేరుకున్న 16,840 పాఠశాల విద్యార్ధులకు నోట్ పుస్తకాలు

**నోట్ పుస్తకాలు జూన్ 2 న విద్యార్థులకు పంపిణీకి ఏర్పాట్లు**

**మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు వెల్లడి**

*నేలకొండపల్లి, మే 30 ప్రభాతవార్త*

:ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ ఏడాది నోట్ పుస్తకాలను కూడ అందించనున్నట్లు నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి లోని మండల విద్యా వనరుల కేంద్రం నందు ప్రభుత్వ పాఠశాలలకు నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం



ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బి.చలపతిరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తుందని ఆయన చెప్పారు. మండలం లోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు మొత్తం 16,840 నోట్ పుస్తకాలు అందినట్లు ఆయన చెప్పారు. జూన్ 2వ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఉచిత పాఠ్య పుస్తకాలు జూన్ 12 న పాఠశాలలు ప్రారంభం రోజున అందించనున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో అందించే సౌకర్యాలను వివరిస్తూ విద్యార్థుల సంఖ్య నమోదు ను పెంచాలని సూచించారు. బడి బాట పిల్లల సంఖ్యను పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్పించేలా తల్లిదండ్రులను ఒప్పించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ లు, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కేక్, స్వీట్లు పంపిణీ చేశారు. జమ్మికుంట బొమ్మల గుడి శివాలయంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాకు ఎనలేని సేవలందిస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకి ఆయురారోగ్యాలతో పాటు అష్టైశ్వర్యాలు రానున్న రోజులలో మరెన్నో ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ఆ భగవంతుని వేడుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, టిపిసిసి ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొలుగూరి సదయ్య, దుబ్బమల్లన్న చైర్మన్ ముద్దమల్ల రవి, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు పొనగంటి రవీందర్, పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, కౌన్సిలర్లు ఒగ్గు రమేష్, చందరాజు,పొనగంటి విష్ణు, మాచర్ల రాజు, కుతాడి తిరుపతి, దిడ్డి రాము, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి డైరెక్టర్ మానుపాటి సూర్య పొనగంటి మధు చిన్నింటి నాగేంద్ర పాత ప్రసాద్ పిట్టల రమేష్ బొంగోని వీరన్న శ్రీహరి దేశిని శ్రీనివాస్ కోనారెడ్డి పురెల్లి రాకేష్ ప్రవీణ్ మురళి మారుతి రెడ్డి మైనర్టీ నాయకులు ఎండి సలీం పాషా కిశోర్ పాతకాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు శనివారం హుజురాబాద్ పట్టణంలో అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. మంత్రి శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అందరి సమక్షంలో కేక్‌ను కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ... మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రిగా రాష్ట్ర ప్రగతిలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.




# రూ.24 కోట్లతో నాలుగు చెక్ డ్యామ్ లు నిర్మాణం

**సాగు లోకి రానున్న 1200 ఎకరాల విస్తీర్ణం**

**చెరువులో అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే చర్యలు**

**ఇరిగేషన్ ఈఈ రమేష్ రెడ్డి వెల్లడి**

**కట్టుకాచారం చెక్ డ్యామ్ పనులను పరిశీలించిన ఇరిగేషన్ ఈఈ రమేష్ రెడ్డి**

*నేలకొండపల్లి, మే 30 ప్రభాతవార్త:*

నూతనంగా రూ.24 కోట్ల తో చెక్ డ్యామ్ లు నిర్మిస్తున్నట్లు ఇరిగేషన్ ఈఈ రమేష్ రెడ్డి వెల్లడించారు. కట్టుకాచారం గ్రామం వద్ద నూతనంగా నిర్మిస్తున్న చెక్ డ్యామ్ నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఈఈ రమేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ, గృహ



నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తో నాలుగు చెక్ డ్యామ్ లను మంజూరు చేసినట్లు తెలిపారు. నూతనంగా పైనంపల్లి, కట్టుకాచారాం, శంకరగిరితండా, ఊటవాగు తండాలలో రూ.24 కోట్లతో చెక్ డ్యామ్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ చెక్ డ్యామ్ నిర్మాణాల వలన దాదాపు 1200 ఎకరాలు సాగులోకి రానున్నటు తెలిపారు. ఈ పనులను యుద్ధప్రాతిపధికన పూర్తి చేసి మూడు నెలలలో వినియోగం లోకి తీసుకువచ్చేందుకు కార్యాచరణను రూపొందించినట్లు ఆయన తెలిపారు. చెక్ డ్యామ్ వలన భూగర్భజలాలు పెరుగుతాయని ఆయన చెప్పారు. చెక్ డ్యామ్ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆయన ఆదేశించారు. చెరువులలో అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. అదే విధంగా చెరువులో అక్రమంగా నీటిని తొలగించి చేపల వేట సాగిస్తే చర్యలు చేపడతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు, జేఈ లు టి.నరేష్, రుత్విన్ రెడ్డి, క్వాలిటీ కంట్రోల్ అధికారి రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు..

*ఇల్లందుకుంట, ప్రభాతవార్త:*

ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఇల్లందకుంట మండల కేంద్రంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి వరకు వివిధ హోదాల్లో బాధ్యతలు చేపట్టి రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న ఘనత ఆయనదే అని అన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ బాబు తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ మరణాంతరం వారి వారసత్వాన్ని అందిపుచ్చుకొని ప్రజానికానికి అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ విధమైన సమస్యలు, ఇబ్బందులు ఉన్నా వెంటనే స్పందించే నాయకుడు శ్రీధర్ బాబు అని కొనియాడారు. నేడు తెలంగాణలో ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి విశేష కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, ముఖ్యంగా మానిఫెస్టో చైర్మన్‌గా తెలంగాణ అన్ని వర్ణాల ప్రజలకు సముచిత గౌరవం ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి రాష్ట్రాన్ని, ప్రజలను అభివృద్ధి వైపు నడిపించేందుకు మానిఫెస్టో తయారు చేసి అందించిన ఘనత దుద్దిళ్ల శ్రీధర్ బాబుదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనుమల్ల సంపత్, గంగారం మహేష్, పెద్ది శివకుమార్, కొరకండ్ల శ్రీనివాస్, గుత్తికొండ రవికుమార్, మీసా రాజయ్య,పాల్గొన్నారు.

# బాలికల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి





## కలెక్టరేట్ లో మాక్ పార్లమెంట్ నిర్వహణ

### పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, మే 30 ప్రభాతవార్త**

ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా వారోత్సవాల సందర్భంగా శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కౌమారదశ బాలికలతో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై బాలికలు నిర్వహించిన మాక్ పార్లమెంట్‌ను పరిశీలించారు. బాల్య వివాహాల నిర్మూలన, మహిళల భద్రత, మహిళా హక్కులు, విద్య ప్రాధాన్యత వంటి అంశాలపై బాలికలు నిర్వహించిన చర్చలను అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మాక్ పార్లమెంట్ ద్వారా బాలికలకు పార్లమెంటరీ వ్యవస్థ, చట్టసభల పనితీరు, ప్రశ్నోత్తరాల సమయం, బిల్లుల ప్రవేశపెట్టడం, చట్టాల రూపకల్పన వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే మహిళా సాధికారత, ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళల పాత్ర, సామాజిక బాధ్యతలు, నాయకత్వ లక్షణాల అభివృద్ధి వంటి అంశాలపై చర్చలు నిర్వహించారు. బాల్య వివాహాల నిర్మూలన, మహిళల భద్రత, మహిళా హక్కులు, సమాజ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం వంటి కీలక అంశాలను మాక్ పార్లమెంట్‌లో ప్రస్తావించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... బాలికల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, నిర్ణయ సామర్థ్యం, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ, చట్టసభల పనితీరు, చట్టాల రూపకల్పన ప్రక్రియ, ప్రజా ప్రతినిధుల బాధ్యతలు, పౌరుల హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించడమే మాక్ పార్లమెంట్ నిర్వహణ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 15 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల కౌమారదశ బాలికల కోసం ప్రత్యేకంగా 529 స్నేహ గ్రూపులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాల తరహాలో ఏర్పాటు చేసిన ఈ స్నేహ గ్రూపుల ద్వారా బాలికల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక చైతన్యం పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఈ స్నేహ గ్రూపుల సభ్యులైన బాలికలతోనే మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు. పార్లమెంట్ ఎలా పనిచేస్తుంది, ప్రజలకు సంబంధించిన అంశాలు ఎలా చర్చకు వస్తాయి, బిల్లులు ఎలా ప్రవేశపెడతారు, చట్టాలు ఎలా రూపొందుతాయి వంటి అంశాలను బాలికలు తెలుసుకోవడం అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో చర్చలు, వాదోపవాదాలు కీలకమైనవని, ప్రతి చట్టం ప్రజల అవసరాలు, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రూపొందించబడుతుందని తెలిపారు. చట్టాలను రూపొందించడం శాసన వ్యవస్థ బాధ్యత కాగా, వాటిని అమలు చేయడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత అని కలెక్టర్ వివరించారు. చట్టాల అమలు తీరును న్యాయవ్యవస్థ పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం అనేది ప్రజల భాగస్వామ్యంతో నడిచే గొప్ప వ్యవస్థ అని, దాని గురించి ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలన, మహిళల భద్రత, మహిళా హక్కులు, వరకట్న నిషేధం, లింగ సమానత్వం, బాలికల విద్య వంటి అంశాలపై కౌమారదశలోనే అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. విద్యతో పాటు సామాజిక, రాజ్యాంగ, రాజకీయ అంశాలపై అవగాహన కలిగి ఉంటే బాలికలు భవిష్యత్తులో సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించగలరని తెలిపారు. అనంతరం బాలికలు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ రాజుతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాలు, సమాజంలో ఎదురవుతున్న వివిధ సమస్యలపై బాలికలు ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి సరఫరా వల్ల యువత, కుటుంబాలపై పడుతున్న ప్రతికూల ప్రభావాలు, బెల్ట్ షాపులు, గుడుంబా వంటి మద్యపాన వ్యసనాల కారణంగా చిన్న వయస్సులోనే యువత బానిసలుగా మారుతున్న పరిస్థితులు, వాట్సాప్ తదితర సోషల్ మీడియా వేదికల ద్వారా అపరిచితులతో పరిచయాల వల్ల ఎదురయ్యే ప్రమాదాలు, గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న బాల్య వివాహాల సమస్యలపై చర్చ జరిగింది. ఈ అంశాలపై ఎస్పీ బాలికలకు చట్టపరమైన నిబంధనలు, భద్రతా చర్యలు, జాగ్రత్తలపై సమగ్ర అవగాహన కల్పించారు. జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కులు, బాలలపై హింస మరియు గృహహింస నివారణ, బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. సమాజంలో బాలికలు ధైర్యంగా ముందుకు సాగేందుకు, తమ హక్కులను తెలుసుకొని వినియోగించుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, అడిషనల్ డి ఆర్ డి ఓ బి. నీలేష్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సోయం సుజాత, జడ్పీ సీఈఓ, డీఈఓ నాగలక్ష్మి, సీపీఓ సంజీవరావు, డీడబ్ల్యూఓ స్వర్ణ లెనినా, డీపీఎంలు, ఏపీఎంలు, కిశోర బాలికల సంఘాల సభ్యులు, ఇతర సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్

**కొత్తగూడెం, మే 30 ప్రభాతవార్త**

జూన్ 5 నుండి 12 వరకు నిర్వహించనున్న పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం ఐ డి ఓ సి కార్యాలయం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూన్ 5వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1,399 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నారని, వారి కోసం



నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరీక్షల నిర్వహణ కోసం నాలుగు మంది చీఫ్ సూపరింటెండెంట్లు, నాలుగు మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, ఫ్యాన్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మరుగుదొడ్లు, ప్రాథమిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్షలకు ముందురోజే తమ పరీక్షా కేంద్రాలను తెలుసుకోవాలని , పరీక్ష జరిగే రోజు కనీసం గంట ముందుగానే కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణలో విద్యుత్ సరఫరా, రవాణా, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు, తాగునీటి సదుపాయాల విషయంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పరీక్షలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి, వైద్యశాఖ ప్రతినిధి డాక్టర్ టి. ప్రతాప్, విద్యుత్ శాఖ డీఈ పి.ఎస్.వి.ఎస్. నందయ్య, ఇల్లందు మున్సిపాలిటీ ప్రతినిధి డి. శ్రీనివాస్, ఆర్టీసీ ప్రతినిధి కె. మోహన్‌రావు, డీపీఓ కార్యాలయ ప్రతినిధి ఎస్. శ్రీనివాస్, పోస్టల్ శాఖ ప్రతినిధి ఎం.డి. అలీం, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ప్రతినిధి ఎం. అశోక్, పోలీసు శాఖ ప్రతినిధి పి.డి. క్రిస్టఫర్, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శంభు ప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ (పరీక్షలు) ఎస్. మాధవరావు తదితర అధికారులు పాల్గొన్నారు.




## పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు అధికారులు

### ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, మే 30 ప్రభాతవార్త:**

పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి పదవీ విరమణ పొందిన ఎస్ఐ, ఏఎస్ఐ, ఏఆర్ ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ లను శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా సత్కరించారు. 42 సంవత్సరాలు పోలీసు శాఖలో తమ సేవలను అందించి పదవీ విరమణ పొందిన ఎస్సై కసిబోయిన సత్యనారాయణ రాజు,37 సంవత్సరాలు పోలీసు శాఖలో తమ సేవలను అందించి పదవీ విరమణ పొందిన ఏఎస్సై జంపాల హనుమంతరావు, 41 సంవత్సరాలు పోలీసు శాఖలో తమ సేవలను అందించి ప్రస్తుతం పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన ఏఆర్ ఎస్ఐ ధారావత్ వెంకటేశ్వర్లు , 36 సంవత్సరాలు పోలీసు శాఖలో తమ సేవలను అందించి ప్రస్తుతం అశ్వాపురం నందు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ ఎట్టా శ్రీనివాసరావు లు శనివారం నాడు పదవీ విరమణ పొందడం జరిగింది. పదవీ విరమణ పొందిన ఈ నలుగురు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శాలువాలతో, పూలమాలతో ఘనంగా సత్కరించి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. పోలీస్ శాఖలో వీరి అనుభవాలను జిల్లా ఎస్పీతో పంచుకున్నారు, వారి కుటుంబ సభ్యులు కూడా వారి యొక్క అనుభవాలను పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షి ంచారు. ఎంతో కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం, యోగా, ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పదవీ విరమణ అనంతరం వారికి ప్రభుత్వం నుంచి అందవలసిన ప్రతిఫలాలు త్వరితగతిన అందేలా చూడాలని కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్యు, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణ, జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు చండీహోమం

**పాల్వంచ, మే 30, ప్రభాత వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం–జగన్నాథపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో ఆదివారం (మే 31) పౌర్ణమి సందర్భంగా వైదిక విధానంలో చండీహోమం నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి తెలిపారు. చండీహోమంలో పాల్గొనే భక్తులకు అమ్మవారి కృపతో ఆయురారోగ్యాలు, సర్వైశ్వర్యాలు కలిగి, ఆర్థిక ఇబ్బందులు తొలగి సుఖసంతోషాలతో జీవిస్తారని వేదాలు పేర్కొంటున్నాయని తెలిపారు. హోమంలో పాల్గొన దలచిన భక్తులు రూ.2,516 చెల్లించి టికెట్ పొందవచ్చని, ముందుగానే లేదా హోమం జరిగే రోజు గోత్రనామాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. హోమంలో పాల్గొనే దంపతులకు శేషవస్త్ర ప్రసాదంతో పాటు ఉచిత అన్నప్రసాదం అందించనున్నట్లు తెలిపారు. ప్రత్యక్షంగా హాజరు కాలేని భక్తుల పేర్లతో కూడా సంకల్పం చేసి హోమం నిర్వహించే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. హోమానికి హాజరయ్యే పురుషులు ధోతి, కండువా, మహిళలు చీర ధరించాలని దేవస్థాన అధికారులు సూచించారు. పూర్తి వివరాల కోసం 6303408458 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని దేవస్థానం విజ్ఞప్తి చేసింది.